# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 09, అక్టోబర్ 2023 | 16 పేజీలు




## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్

4లో...



పవర్‌గ్రిడ్ వరకు ఆరు వరసల రహదారి

పదేళ్లలో వందేళ్ల భవిష్యత్తు నిర్మించాం

తియ్యగా పుల్లగా మాట్లాడితే నిధులు రావు

మంత్రి పువ్వాడ అజయ్

# నా చిత్తశుద్ధిని.. నిరూపించుకుంటా



2వ పేజీలో...

రఘునాథపాలెం అక్టోబర్,08, ప్రభాతవార్త : ఖమ్మం నియోజకవర్గంలో పదేళ్లలో వందేళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి పెద్దపీట వేసామని ఈ అభివృద్ధి ఎట్టిపరిస్థితుల్లో ఆగకూడదని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి రఘునాథపాలెం మండలం మంచు కొండ, బూడిదంపాడు గ్రామాల్లో రు32.13కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్స వాలు చేశారు. ఈ రెండు గ్రామాల్లో రాత్రివేళ అయినప్పటికి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ మండలానికి వచ్చినన్ని నిధులు ఎక్కడా రాలేదని వట్టిగా తియ్యగా పుల్లగా మాటలు చెపితే అట్టి నిధులు రావని ముఖ్యమంత్రి వద్ద పోరాడి తెచ్చానని గుర్తు చేశారు.

# డీఎంఎల్‌టీ పరీక్షల్లో చేతివాటం

ఒక్కో విద్యార్థి నుంచి రూ.4 వేల నుంచి రూ.6 వేలు వసూలు

పరీక్షలు పూర్తయ్యే వరకు కేంద్రంలోనే ఒకేషనల్ కాలేజీల నిర్వాహకులు

చేతివాటం ప్రదర్శిస్తున్న ఒకేషనల్ కాలేజీ



కొత్తగూడెం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త: డిప్లమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (డీఎంఎల్‌టీ) పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. 2022-23 ఏడాదికి మూడు సబ్జెక్టులతో పాటు మూడు ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహించేందుకు బోర్డు అని ఏర్పాట్లు చేసింది. ఈ పరీక్షలకు కొత్తగూడెం మెడికల్ కళాశాలను పరీక్ష కేంద్రంగా రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారు నిర్ణయించారు. ఈ పరీక్షల్లో ఒకేషనల్ కాలేజీల నిర్వాహకులు,




2వ పేజీలో...



2వ పేజీలో...

## నో డౌట్..కారు పంచరు

# ఖాయమేనట..!

హరిప్రియకు ప్రత్యామ్నాయం

ఆలోచించకుంటే భారస ఓటమి తథ్యం

అధిష్టానానికి హరిప్రియ అసమ్మతి నేతలు అల్టిమేటం

రోజు రోజుకు రాజుకుంటున్న అసమ్మతి సెగ

బయ్యారంలో ఆదివారం అసమ్మతి నేతల సమావేశం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు భారస అభ్యర్థి హరిప్రియ టికెట్ విషయంలో అధిష్టానానికి పలుమార్లు మన గోడును విన్నవించుకున్నాం.. హరిప్రియ భర్త హరిసింగ్ నియంతపోకడలతో ఆత్మాభిమానాన్ని చంపుకుని ఎన్నాళ్లనికొనసాగాలి.. నియంతలా వ్యవహరిస్తుంటే ఎన్నిరోజులని భరించాలి.. ఇప్పటికీ షాడో ఎమ్మెల్యేగా వైఖరిలో మార్పు రాకున్నా ఎమ్మెల్యేగా హరిప్రియను గెలిపించాలా..? ఇప్పుడే ఇలా ఉంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిస్తే మా పరిస్థితి ఎంటో మీరే అర్థం చేసుకోండి..! మేము పార్టీకి వ్యతిరేకం కాదు..అధిష్టానం చెప్పే విషయాలను తూచా తప్పకుండా ఆచరిస్తూ గౌరవిస్తూ ఇన్ని రోజులు పనిచేశాం.. నేతలుగా,




2లో...

# బ్యాంకుకు రైతు నో ఎంట్రీ

బ్యాంకుల్లో దళారీ వడ్డీ వ్యాపారుల హవా

దళారులతో వస్తేనే రైతులకు ఇక్కడ బ్యాంకుల్లో రుణాలు

వడ్డీ వ్యాపారులతో కుమ్మక్కై రైతుల నడ్డి విరుస్తున్న బ్యాంకర్లు

రుణమాఫీ జాబితా వడ్డీ వ్యాపారుల చేతుల్లో

ములకలపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థికంగా అభివృద్ధి చేయాలని తలస్తే జిల్లాలోని ములకలపల్లి



16లో..

## ఈ రోడ్డు మాకొద్దు

ఐటిడిఏ పనులపై కొండతోగు గిరిజనుల ఆగ్రహం

రూ.70లక్షల మంజూరీతో ఇలాగేనా చేసేది

కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామంటున్న గ్రామీణులు

# సంక్షేమ కార్యక్రమాలకు కేరాఫ్‌గా తెలంగాణ

16లో..

గ్యారెంటీల పేరుతో వచ్చే వారికి గ్యారంటీ లేదు

మదన్‌లాల్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

ఖమ్మం ఎంపి, బిఆర్ఎస్ పార్టీమెంటరీ నాయకుడు నామ నాగేశ్వరరావు



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో రూ.5.83 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు చేశారు. 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్‌లో ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 32వ డివిజన్ జహీర్‌పురలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సీడీపీ నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 50వ డివిజన్ మామిళ్లగూడెం ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.28.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 57వ డివిజన్ రమణగుట్ట ఎస్సీ కాలనీ, హనుమాన్ నగర్ నందు ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.20లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 7వ డివిజన్ టేకులపల్లి, లక్ష్మీనగర్ నందు నిధులు ఎస్‌డీఎఫ్, ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 8వ డివిజన్ గోపాలపురంలో ఎల్‌ఆర్‌ఎస్, సుడా నిధులు రూ.1.85 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్స్, సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధికి తీసుకొచ్చినన్ని నిధులు ఏ నియోజకవర్గంలో రాలేదు అని అన్నారు. చేస్తున్న అభివృద్ధికి కొందరు అడ్డం పడాలని చూస్తున్నారని, కాళ్ళకు అడ్డం పడతాం అని సవాల్ చేసిన వారికి ఇదే అల చేస్తే పిండి పిండి చేస్తాం, జాగ్రత్త అని హెచ్చరించారు. గోళ్ళపాడు ఛానల్ నిర్వాసితులకు పువ్వాడ అజయ్‌నగర్ కాలనిఇలో కొందరు వ్యక్తులు అవక్కులు చవాకులు పేలుతున్నారని, నగరాభివృద్ధిని అడ్డుకోవడం మీ తరం కాదని, ఇక్కడ ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని, వారిని ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఇక్కడ అజయ్ అన్న ఉన్నాడు, చూస్తు ఊరుకోడు బిడ్డా అని హెచ్చరించారు. ఇక్కడ ప్రజలంతా నా వాళ్ళని, వాళ్లకు ఎలాంటి కష్టం రాన్వీను అని, ఎలా అభివృద్ధి చేస్తా అన్ని చెప్పారు కదా, అందుకే ఒక్క పువాడ అజయ్ నగర్ కాలనీలోనే రూ.1.87కోట్లు పెట్టీ రోడ్లు, సీసీ డ్రైన్‌లు వేస్తున్నామని అన్నారు. ఇంకా చాలా అభివృద్ధి జరుగుతుందని, అన్ని పనులు పూర్తి చేస్తామని, ఇక్కడ ఒక్కో గజం రూ.10వేలు ఉందని, రానున్న రోజుల్లో రూ.20వేలు అవుతుందని, అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారుతుందన్నారు. మీరంతా మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డిఈలు నవ్య జ్యోతి, రంగారావు, కార్పొరేటర్లు సరస్వతి రవి నాయక్, రాపర్తి శరత్, పగడాల నాగరాజు, అబ్బాస్, పరశురాం, దోరేపల్లి రవి, దేవభక్తుని కిషోర్ బా బు, సురేష్ నాయక్, గొల్లపూడి హరికృష్ణ, ఆత్కూరి హనుమాన్, నాయకులు పాల్గొన్నారు.

# డీఎంఎల్‌టీ పరీక్షల్లో చేతివాటం...

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన చెప్పిందే వేదం అన్నట్లు తనకు ఎదరు చెప్పరనే ధైర్యంగా దర్జాగా వసూలు చేసి మరీ పరీక్ష జరిగే కేంద్రంలోనే ఏకంగా మకాం వేసి పరీక్ష జరిగినంత సేపు ఆ పరిధిలోనే ఉంటూ అభ్యర్థులకు సహకరించినట్లు తెలుస్తోంది.

డిప్లమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. 2022-23 ఏడాదికి సంబంధించి మూడు సబ్జెక్టులతో పాటు మూడు ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహించేందుకు బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పరీక్షలకు కొత్తగూడెం మెడికల్ కాలేజీలో పరీక్షా కేంద్రంగా రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ నిర్ణయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల నుంచి 21 కళాశాలల్లో డీఎంఎల్‌టీ కోర్సు చదివిన విద్యార్థులు కొత్తగూడెం మెడికల్ కళాశాలలో పరీక్షను రాశారు. మొత్తం 754 మంది విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మదానయహ్నాం ఒంటిగంట వరకు పరీక్ష సమయంగా నిర్ణయించగా తొలి పరీక్ష పాతాలజీ అండ్ బ్లడ్ బ్యాంకింగ్ థియరీకి 38 మంది వి ద్యార్థులు గైర్హాజరయ్యారు. కాగా ఈ పరీక్షలకు డీఎంఎల్‌టీ ఒక్కో అభ్యర్థి నుంచి విద్యార్థుల ను ంచి సుమారు నాలుగు వేల నుంచి ఆరు వేల వరకు నగదును ఉమ్మడి జిల్లాలో ఉన్న డీఎం ఎల్‌టీ కళాశాలకు చెందిన సిబ్బంది వసూలు చేసి నట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. విద్యార్థులకు హాల్ టిక్కెట్లను వారి వద్ద ఉంచు కొని చేతివాటం చూపినట్లు ప్రచారం సాగుతోంది.

**- చేతివాటం ప్రదర్శిస్తున్న ఒకేషనల్ కాలేజీ యాజమాన్యం**

అసలు డీఎంఎల్‌టీ పరీక్షల్లో ఒక్కో అభ్యర్థి నుంచి డబ్బులు వసూలు చేయాలనే ఆలోచనకు ఆజ్యం పోసింది మాత్రం కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న ఓ ఒకేషనల్ కాలేజీ నిర్వాహకుడే అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే సదరు వ్యక్తి యూనియన్ రాష్ట్ర నాయకుడిగా ఉన్నందున ఆయన చెప్పినట్లుగానే మొత్తం జరుగుతోందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. కొత్తగూడెం మెడికల్ కాలేజీ పరీక్షా కేంద్రంలో ఉన్న క్యాంటీన్‌లో సదరు వ్యక్తి పరీక్ష సమయం ప్రారంభం నుంచి చివరి వరకు అందులోనే ఉండి ఎవరైతే డబ్బులు ఇచ్చారో వారందరికీ కాపీలు అందించినట్లు తెలుస్తోంది. అయితే అసలు పరీక్ష రాసే వారు, పరీక్షల సిబ్బందిని తప్ప మరెవ్వరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. అయితే పరీక్ష జరిగే సమయంమొత్తం సదరు వ్యక్తి క్యాంటీన్‌లో ఎలా కూర్చొని ఉన్నాడని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే గేట్ వద్ద ఉండే సిబ్బంది ఎలా అనుమతించారని, ఈ విషయాలపై విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు. అదే విధంగా ఓ మహిళ అభ్యర్థిని పరీక్షా సమయం తర్వాత ఆలస్యంగా కేంద్రానికి రావడంతో సదరు అధికారులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా సదరు అభ్యర్థిని ఫోన్‌లో మాట్లాడటంతో సెక్యూరిటీ సిబ్బంది కూడా ఫోన్‌లో మాట్లాడి గేట్ ఓపెన్ చేసి ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

డీఎంఎల్‌టీ పరీక్షల్లో ఒక్కో అభ్యర్థి నుంచి రూ.4 వేల నుంచి రూ.6 వేలు వసూలు చేసి మరీ వారికి మాస్‌కాపీయింగ్ అందించి పరీక్షలు రాయించారన్న విషయం దావానంలా వ్యాపించడంతో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచిగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే మెరిట్ స్టూడెంట్స్‌పై దీని ప్రభావం ఎంతగానో పడుతుందని, అసలు కళాశాలలకు రాకుండా గైర్హాజరయ్యే విద్యార్థులు ఎలాగైనా పాస్ కావాలనే ఇలా డబ్బులు లంచంగా చూపించి పరీక్షల్లో మాస్ కాపియింగ్‌కు పాల్పడుతున్నారని, ఇలాంటి చర్యల వల్ల మంచిగా చదివే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వారి భవిష్యత్తు అగమ్య గోచరంలో పడుతుందని, వెంటనే ఈ విషయాలను గుర్తించి పారామెడికల్ బోర్డు ఉన్నతాధికారులు మరలా ఈ పరీక్షలను నిర్వహించాలని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

**- ఈ విషయం గురించి నాకు తెలియదు : డాక్టర్ లక్ష్మయ్య, జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్**



డీఎంఎల్‌టీ పరీక్షల నిర్వహణలో డబ్బులు తీసుకుంటున్నారనే విషయం గురించి నాకు తెలియదు. అయితే కొందరు వచ్చి నన్ను అప్రోచ్ అయ్యారు, పరీక్షల్లో సహకరించాలని చెప్పారు. అయితే అలాంటివేమీ కుదరదు, మీకు దండం పెడతా... అని వారిని పంపించాను.

# బ్యాంకుకు రైతు నో ఎంట్రీ

మండలంలో అందుకు విరుద్ధంగా నడుస్తుంది. ములకలపల్లిలో ఉన్న ఐదు బ్యాంకులు ఏసీజీవీబీ ములకలపల్లి, జగన్నాథపురం, ఎస్బీఐ ములకలపల్లి, పూసుగూడెం, డీసీసీ ములకలపల్లి శాఖలతో మొత్తం ఐదు బ్యాంకులు ఉన్నాయి. ఈ బ్యాంకులు ఉదయం పనివేళలు ప్రారంభం అయింది మొదలు సాయంత్రం మూతపడే వరకు దళారులు బ్యాంకుల వద్ద రుణగ్రహీతలతో సందడిగా మారుతున్నాయంటే ఇక్కడ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీ మండలమైన ములకలపల్లిలో అధికశాతం గిరిజన అమాయక రైతులే ఎక్కువ. ఇదే బ్యాంకర్లకు దళారీ, వడ్డీవ్యాపారుల పాలిటవరంగా మారింది. అమాయక నిరక్షరాస్యులైన రైతులను ఆసరా చేసుకుని బ్యాంకు అధికారులతో కుమ్మక్కైన దళారీ వడ్డీ వ్యాపారులు కలిసి తిలాపాపం..తలా పిరికెడు అన్న చందంగా రైతులను దోచుకుం టున్నారు. రుణమాఫీ జాబితాను బ్యాంకర్ల నుంచి తీసుకుని వారిలో అమాయకులను ఎంచుకున్న దళారీ వడ్డీ వ్యాపారులు రైతులతో మీకు రుణమాఫీ అయింది... కొత్త రుణం ఇస్తారు..కొత్త ప్రభుత్వం వస్తే మళ్లీ రూ.2 లక్షలు రుణమాఫీ వస్తుందని చెబుతూ రైతులను బ్యాంకు అధికారుల వద్దకు దగ్గరుండి రుణాలు ఇప్పిస్తూ వారి నుంచి లక్షకు 10శాతం నుంచి 20 శాతం వరకు వసూలు చేస్తు న్నట్లు సమాచారం. అలాగే రుణమాఫీ పోను వారు చెల్లించే డబ్బులను సైతం దళారులే చెల్లించి అదనంగా 10శాతం వరకు వసూలు చేస్తున్నారు. ఇంత మొత్తంలో రుణం తీసుకున్న రైతులకు వారిపేరుపై 2లక్షల రుణం ఉండటంతో పాటు వారి చేతికి పది, ఇరవైవేల కంటే ఎక్కువ అందడంలేదు. రుణాలు మంజూరు చేసిన అధికారులకు సైతం వాటాలు అందడం తోనే దళారులు లేకుండా వచ్చిన రైతులకు రుణాల మంజూరులో బ్యాంకర్లు జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. శనివారం ఎస్‌బీఐ ములకలపల్లి శాఖలో ఖాతాదారుల కంటే దళారు లే ఎక్కువగా ఉన్నారంటూ బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు చర్చించుకోవడం విశేషం. ఇందుకు నిదర్శనంగా బ్యాంకుల్లో ఉన్న సీసీ పుటేజీలను బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి బ్యాంకుల్లో నడుస్తున్న దళారీ వడ్డీ వ్యాపారాన్ని అడ్డుకట్టవేసి అమాయక రైతులను వారి బారిన పడి మోస పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చిత్తశుద్ధిని నిరూపించుకుంటా

(మొదటి పేజీ తరువాయి..)

ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అక్కడ కేసిఆర్, ఇక్కడ నేను హ్యాట్రిక్ కొట్టాలని అప్పుడే మీ రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. ఖమ్మం నగరమే మీ దగ్గరకు చేరడంవల్ల మీ గ్రామాల్లో జరిగినంత అభివృద్ధి ఎక్కడా జరగలేదని మరొకసారి అవకాశం ఇస్తే అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తానన్నారు. కేవలం నాలుగేళ్ల మంత్రి పదవి హయాంలో తాగునిటికి సాగునీటికి లోటులేకుండా వ్యవసాయాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది వేల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. గృహలక్ష్మి పథకం, దళితబంధు, బిసిబంధు, వంటి పథకాలు రానివారు బాధపడవద్దని వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఖమ్మంలో తనగెలుపు నిర్ణయం జరిగిపోయిందని తద్వారా అదనంగా అలాంటి పథకాలను తీసుకువచ్చి ప్రతిఒక్కరికి అందిస్తానని హామీ ఇచ్చారు. రఘునాథపాలెం మండల కాంప్లెక్స్ నుండి మంచుకొండ, బుడిదంపాడు మీదుగా పవర్‌గ్రిడ్ వరకు ఆరువరసల రహదారిని నిర్మించి ఎన్నికలు కాగానే వచ్చే జనవరిలో కొత్తప్రభుత్వం హయాంలో బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభింపచేస్తానని స్పష్టం చేశారు. తొలుత మంచుకొండ గ్రామంలో జిల్లా ఎస్సి,ఎస్టి, బిసి, ముస్లిం, మైనారిటీ మహాసేన అధ్యక్షులు మందా సంజీవరావు ఆధ్వర్యంలో దళితులు మంత్రి తోడ్కొని వెళ్ళి ఘనస్వాగతం పలికారు. బుడిదంపాడులో ఉపాధిహామీ నిధులు రు.49లక్షలతో నిర్మించిన 18 సిమెంట్‌రోడ్లు సుడా నిధులు రు.10లక్షలతో మరో మూడు రహదారులు సియస్‌ఆర్ ట్రాన్స్‌కో నిధులకింద 10 లక్షలు కేటాయించి డొంక రోడ్డును ఈ గ్రామంలో రు.3.50లక్షలతో హైమాస్ట్ లైట్లను కూడా ప్రారంభించారు. మంచుకొండలో రు. 25.50 కోట్లతో సిఆర్‌ఆర్ నిధులతో పాటు అన్ని ప్రధాన రహదారులు లింకు రోడ్లు బిటి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. రు. 5.02కోట్లతో నిర్మించిన 145 రహదారులు డ్రైనేజి పనులకు, రు. 10లక్షలతో సుడా నిధుల ద్వారా 7 పనులకు శంకుస్థాపన రు. 3.50లక్షలతో నిర్మించిన హైమాస్ట్ లైట్లను మంత్రి ప్రారభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వాంకుడోతు విజయ, షేక్ మీరాసాహెబ్, ఎంపిపి గౌరి, జడ్‌పిటిసి ప్రియాంక, ఎంపిటిసిలు వల్లభనేని సత్యావతి, తేజావత్ రాణి, ఎంపిడివో రామకృష్ణ, తాహసీల్దార్, లూథర్‌ఫ్రాన్సిస్, నాయకులు మందడపు నరసింహారావు, మందడపు సుధారర్, మందడపు మాదవరావు, షేక్ సోందు, లక్ష్మణ్‌నాయక్ కార్యదర్శులు నిమ్మటూరి నాగేశ్వర్రావు, కేళోత్ మధు తదితరులు పాల్గొన్నారు.

# నో డౌట్..కారు పంచరు ఖాయమేనట..!!



ప్రజా ప్రతినిధులుగా మేం ఇంకా దిగజారలేము.. ప్రజలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. షాడో ఎమ్మెల్యే అనుసరిస్తున్న విధానాలతో ఏ విధంగా మేము ప్రజల్లోకి వెళ్లి ఓటు అడగాలి ఇప్పటికైనా భీఫాం ఇవ్వకుండా ఆపండి ప్రత్యామ్నాయంగా మీ రెవ్వరినైనా నిలబెట్టండి భారసా గెలుపు నల్లేరమీద నడకే..ఒక వేల అధిష్టానం హరిప్రియకే భీఫాం ఇచ్చి నిలబెడితే మీ మంతా హరిప్రియ ఓటమికై శక్తివంచన లేకండా చూడటంతో పాటు నోటాకైనా ఓటేస్తాం అంటూ ఆదివారం బయ్యారంలో బయ్యారం సొసైటీ ఛైర్మన్ మూలమధుకర్‌రెడ్డి, గార్ల మండల నాయకులు దరాఢ్గ ప్రసాద్ నిర్వహించగా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటైనట్లు సమాచారం. ఈ సమావేశానికి పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి పివి.కృష్ణారావు, అసమ్మతి నేతలు సమావేశంలో మాట్లాడినట్లు సమాచారం.

**-అసమ్మతి చల్లారదు..అధిష్టానమే ఆలోచించాలి**

ఇల్లెందు భారస టికెట్ హరిప్రియకు ఇవ్వద్దని పునరాలోచించాలని ఇప్పటికే తామంతా పలుమార్లు విన్నవించాం. ఈ విషయంలో అధిష్టానం హరిప్రియకే భీఫాం ఇస్తే తాము తమ దారి చూసుకుంటామని సమావేశంలో అసమ్మతి నేతలు సమావేశంలో స్పష్టం చేశారనేది తెలుస్తోంది. పార్టీ ఆదేశాల ప్రకారం ఇన్నాళ్లు ఓపిక పట్టాం ఇకపై ఆలోచించేది లేదు అదిష్టానం ఎంత సర్ధి చెప్పినా పునరాలోచించే సమస్యే ఉండదనేది ఖరాకండిగా మాట్లాడారట. ఏది ఏమైనా ఒక వైపు హరిప్రియవైపే అధిష్టానం మొగ్గుచూపుతూ అసమ్మతిని చల్లారస్తుందేమోనని అందరూ మాట్లాడుకుంటున్నా మరోవైపు అసమ్మతి నేతలు మాత్రం హరిప్రియ ఓటమికై పావులు కదుపుతు ఎప్పటికప్పుడు ప్రణాళికలను రూపొందిస్తున్నారనేది సమావేశాలను బట్టి తెలుస్తుందని పార్టీ నాయకులే వాపోతున్నారు. ఇప్పటికే పార్టీ పరువు దిగజారిపోతందని గత ఎన్నికల్లో సైతం అధికారంలో ఉన్నప్పటికీ ఓటమి చవిచూశామని. ఇప్పుడు సొంత పార్టీలోనే వర్గపోరుతో భారస గెలుపు ఎలా సాధ్యమవుతుందని పార్టీ వర్గాలే మాట్టాడుకుంటుండటం గమనార్హం.

# నేనే రాజు నేనే మంత్రిగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

**-ఇల్లందు బిఆర్ఎస్ అభ్యర్థిని మార్చకపోతే పార్టీకి తీరని నష్టం -ఇల్లందు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు**



*బయ్యారం, అక్టోబర్08, ప్రభాతవార్త*

నేనే రాజు నేనే మంత్రి అన్నట్లుగా ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తీరు ఉందని బిఆర్ఎస్ అదిష్టానం పునరాలోచించి రాబోయే ఎన్నికల్లో ఇల్లందు అభ్యర్థిని మార్చాలని లేనిపక్షంలో నియోజకవర్గంలో పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం బయ్యారం మండలంలో సొసైటి చైర్మన్ మూల మధూకర్‌రెడ్డి, మండల నాయకుడు దుర్గాప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అధికార ప్రతినిధితో కలిసి పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే హరిప్రియ ఆమె భర్త హరిసింగ్ ఆగడాలు అంతులేకుండా పోతున్నాయని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులను లెక్కచేయకుండా వారి ఒంటెద్దు పోకడలతో విసిగి వేసారిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె విధానాలతో స్వంత పార్టీ నాయకులే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అదిష్టానం గ్రహించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. స్థానిక నేతల అభ్యర్థనలను కాదని హరిప్రియకే బీఫాం ఇస్తే నియోజకవర్గంలో పార్టీకి తీరని నష్టం జరుగడం ఖాయమని, నోటాకైనా ఓటు వేస్తాం కాని బిఆర్ఎస్‌కు మాత్రం ఓటు వేయమని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపిపి చీమల నాగరత్నం, జాని, కృష్ణప్రసాద్, బయ్యారం ఎంపిపి చేపూరి మౌనిక, రవి, దేవిలాల్, ఈసం నర్సింహరావు, రాములునాయక్, తిరుమల శైలజ, సర్పంచ్ కోటమ్మ, కవిత, ఆయా మండల, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 15లోగా పెండింగ్ బిల్లులు చెల్లించాలి




*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ఈ నెల 15లోగా చెల్లించాలని లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్‌వియం ఫంక్షన్‌హాలులో సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియుటిఎస్ యూనియన్ ఎంతోగానో కృషిచేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో 80వేలకు పైగా అత్యధిక ఉపాధ్యాయ సభ్యత్వాలు కలిగిన ఏకైక సంఘం పిఆర్‌టియు మాత్రమేనని అన్నారు. ముందుగా 1970లో పిఆర్‌టియు యూనియన్‌ను స్థాపించిన సమయంలో వ్యవస్థాకులుగా ఉన్న శ్యామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేగాకుండా సోమయ్య, భాస్కర్, ఉపేందర్‌లకు కూడా నివాళులు అర్పించి రెండునిమిషాలు మౌనం పాటించారు. సర్వశిక్షాభియాన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు త్వరలోనే ముఖ్యమంత్రి ద్వారా తీపికబురు అందిస్తానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ జిల్లా, మండల బాధ్యులు కుడితి ఉపేందర్‌రెడ్డి, మురళీధర్‌స్వామి, కల్లెం వెంకటరెడ్డి, రామోజి, ఉమాదేవి, గీత, శ్యామలాదేవి, గాయత్రి, శ్రీనివాస్, ఈశ్వర్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగభద్రత కల్పించాలి



*గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:*

ప్రజల ఆరోగ్యం సంరక్షణలో గ్రామాలలో ఇంటింటికి తిరిగి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్లకు పనితగ్గవేతనాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెహ్రూసెంటర్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం రెండవరోజుకు చేరుకుంది. సమ్మెశిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా, రోగాలబారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తు ప్రజారోగ్యాన్ని సంరక్షించడంలో ఆశాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. 18వేల రూపాయలు ఫిక్స్‌డ్ వేతనాలను అందించిఇఎఫ్, ఈఎస్ఐ, 5లక్షల ప్రమాద భీమా కల్పించాలని, ఏఎన్ఎం జిఎన్ఎం పోస్టులలో ఆశాలకు ప్రమోషన్ ఇవ్వాలని, ప్రసూతి సెలవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో కన్వినర్ కందునూరి శ్రీనివాస్, పి.రమాదేవి, ఉమాదేవి, పుష్ప, రమణ, నమ్మి, ఆశాకుమారి, విజయలక్ష్మీ, సుజాత, కౌసల్య, శాంత, నాగమణి, భద్రమ్మ, జ్యోతి, తదితరులున్నారు.

## ప్రభుత్వాల తప్పుడు విధానాలను తిప్పికొట్టాలి



*మరిపెడ, అక్టోబర్08, ప్రభాతవార్త*

తప్పుడు విధానాలతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాల మోసాలను కళారూపాల ద్వారా ఎండగట్టాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సైదులు పిలుపునిచ్చారు. ఆది వారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. 1943లో సర్దార్ అప్సి, సుద్దాల హన్మంతు, నలగొండ అంజన్న మహనీయుల త్యాగాలతో ఏర్పడిన కళారంగం ప్రజానాట్యమండలి అన్నారు. తప్పుడు విధానాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను ఎండగట్టడానికి ప్రజానాట్యమండలి నడుం బిగించాలన్నారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మెల్కొల్పడానికి గ్రామగ్రామాన కమిటీలుగా ఏర్పడి ప్రజానాట్యమండలిని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, పత్తేపురపు అర్జయ్య, కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, ఇతర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పేకాటరాయుళ్లపై పోలీసు దాడులు

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో శనివారం రాత్రి పేకాటరాయులపై పక్కా సమాచారంతో తిరుమలయపాలెం ఎస్సై వరాల శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పిండిప్రోలు గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ ఎనకాల నిర్మానిష ప్రాంతంలో రాత్రి సమయాల్లో పేకాట ఆడుతూ మద్యం సేవిస్తూ చెడు వ్యసనాలకు యువత గురవుతున్నారని పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించగా దాడుల్లో 1600 నగదు పిండిప్రోలు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని నమోదు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మిగతా వ్యక్తులు పోలీసులను చూసి పరారయ్యారని వారిని వెంటనే గుర్తిస్తామని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పేకాట గంజాయి లాంటి వ్యసనాలకు గురికా వద్దని అలాంటివారు ఉంటే వెంటనే సమాచార ఇవ్వాలని ఎస్ఐ వరాల శ్రీనివాస్ తెలిపారు.

## ఎమ్మెల్యేకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి



*ఇల్లందు,అర్బన్,అక్టోబర్8, ప్రభాతవార్త:*

గత 12 రోజులుగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ఆదివారం ఎమ్మెల్యే హరిప్రియకువినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ,చాలిచాలని వేతనాలతో ఈ పథకాన్ని నడిపించటం సాధ్యంకాదన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,నూతనంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకం సైతం నేటి ధరలకు,వేతనాలతో కొనసాగించింటం సాధ్యం కాదన్నారు.ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే హరిప్రియ సమస్యలనకు ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నబి,లక్ష్మీ,సరోజా, సోమక్క,జయ, కౌసల్య,సైదమ్మ, కేతమ్మ,బుచ్చమ్మ,జ్యోతి,అనసూర్య,రాణి,పార్వతి,వద్మ,శాంతి పాల్గొన్నారు.

## రైతులు మేలు రకమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి



*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

రైతులు మేలు రకమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి కోరారు.నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు.కామేపల్లి మండలం టేకులతండాలో లకావత్ చిన్న రైతు పత్తి చేనులో రైతు ప్రదర్శన క్షేత్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వేద విత్తనాల జనరల్ మేనేజర్ నాగేంద్రబాబు, శ్రీనివాసరెడ్డి, సామ్య, కూకట్ల నాగేశ్వరరావు, నరసింహారావు, రైతులు దమ్మాలపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## దేవరకొండలో కేంద్ర బలగాల కవాత్

*దేవరకొండ, ప్రభాతవార్త :*

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా దేవరకొండ పట్టణంలో మంగళవారం స్థానిక డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు పలు వీధుల్లో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలీసులు భద్రత కల్పిస్తారని తెలిపారు. ప్రజలలో ఆలోచన కల్పించే ఉద్దేశ్యంతో కవాత్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




# కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం

**-భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**-ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోను, కేంద్రంలోను, కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య దుమ్ముగూడెం మండలంలోని పాత నారాయణరావుపేట, కొత్తనారాయణరావుపేట గ్రామాలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆ రెండు గ్రామాల్లో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి ఎమ్మెల్యే వీరయ్య పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం కల్లిబొల్లి మాటలు చెపుతుందని, అబద్దపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, గిరిజన ప్రాంతాలు బాగుపడాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వృద్ధులకు



దివ్యాంగులకు పెన్షన్‌లు పెంచుతుందని, ఆరు ఖచ్చితమైన హామీలను నెరవేరుస్తుందని, ఇంధన మరియు గ్యాస్ ధరలను తగ్గిస్తుందని గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా తొలుత గ్రామాల్లో పర్యటించేందుకు వచ్చిన ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, అన్నెనారాయణమూర్తి, దర్శి సాంబశివరావు, లంకా శివ, కనుబుద్ది దేవా, సోడి చంటిబాబు, కుర్సం మారయ్య, గుమ్మడి శ్రీను, వాసం వీరభద్రం, పాయం శేఖర్, కొర్సా రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## లీక్ అయిన మిషన్‌భగీరథ పైపులైన్‌కు మరమ్మత్తులు చేయాలి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలం భగవాన్‌దాస్‌లోని పేతురు దేవాలయం (చర్చి) సమీపంలో గత అనేక నెలల నుండి మిషన్ భగీరథ పైపులైన్ లీకు అవ్వడం వలన నీరు వృధాగా పోతుందని ఆదివాసీ కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు ముర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారుల నిర్లక్ష్యం వలన నీరు కలుషితం అవుతుందని, ఈ నీరునే స్థానిక ప్రజలు తాగుతున్నారని, ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, రోడ్డు పైన నీరు ప్రవహించడం వలన పిల్లలు, వృద్ధులు, మహిళలు (పాదచారులు) ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ సమస్యను స్థానిక ప్రజలు సంబంధిత అధికారుల దృష్టికి అనేక సార్లు తీసుకువెళ్ళినా అధికారులు స్పందించలేదని మండిపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## శ్రీకనకదుర్గమ్మ తల్లి దేవస్థాన నూతన అధ్యక్షుడికి సన్మానం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద వేంచేసి ఉన్న శ్రీకనకదుర్గమ్మ దేవస్థానం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన చింతాడి రామకృష్ణను పట్టణ సంఘ సేవకుడు లయన్ గాదె మాధవరెడ్డి ఆదివారం దేవస్థానంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ .. అమ్మవారి గుడిని ఎంతగానో అభివృద్ధి చేయించాలని, అధిక సంఖ్యలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించే విధంగా సకల సౌకర్యాలు ఏరాప్టఉ చేయాలని పలు సూచనలు చేశారు. ఈ యొక్క పదవీకాలం పూర్తిగా అమ్మవారి సేవలో నిమగ్నం అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథశర్మ, రమణ, రవి, సభ్యులు పాల్గొన్నారు.

## నేడు భద్రాచలంలో పర్యటించనున్న మంత్రి పువ్వాడ

*భద్రాచలం,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం భద్రాచలం పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు మంత్రి పువ్వాడ పర్యటన వివరాలను అడిషనల్ ప్రైవేట్ సెక్రటరి ఎం.ఎస్.గౌతమ్ వివరించారు. మంత్రి పువ్వాడ ఉదయం 10 గంటలకు భద్రాచలం చేరుకుని కూనవరం రోడ్డులో గల సీఆర్‌పీఎఫ్ క్యాంపు దగ్గర, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గోదావరి నదికి ఎడమవైపున వరద ఒడ్డున అప్రోచ్ రోడ్డు ఏర్పాటు పనులకు శంకుస్థాపన, 10.20కు భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కిచెన్ కాంప్లెక్స్, సీసీ రోడ్లు, ఆప్తాల్మిక్ వింగ్, పునరుద్దరించిన బ్లడ్ బ్యాంకు, పునరుద్దరించిన మార్చురీ ప్రారంభోత్సవం, 10.40కు భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్‌డీఎఫ్ గ్రాంట్ కింద అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా 11 గంటలకు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. 12.30 గంటలకు భోజనం అనంతరం ఖమ్మం తిరుగు ప్రయాణం అవుతారని తెలియజేశారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**-భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



క్రికెట్ బెట్టింగ్ నిర్వహకుల భరతం పడతామని ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్పష్టం చేశారు. అమాయక ప్రజలను, యువకులను లక్ష్యం చేసుకుని ఎక్కువ డబ్బు సంపాదించుకోవచ్చని ఆశలు ఆయన రేకెత్తించే బెట్టింగ్ నిర్వహకులు ప్రజలను మోసగిస్తే కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేసి ఉంచి విస్తృత తనిఖీ చేస్తామన్నారు. అమాయకుల బలహీనతను అసరాగా చేసుకొని బెట్టింగ్‌కు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. భద్రాచలంలో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్టు తెలిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. బెట్టింగ్‌పై సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

## వారపు సంతలో అన్నదానం

**-విజయవంతంగా 99వారాలు పూర్తి**

*చర్ల, ప్రభాతవార్త :*

వారపు సంతకు వచ్చే ఆదివాసీల కోసం మీకోసం మేమున్నాం కమిటీ ఆధ్వర్యంలో వారం వారం అన్నదాన కార్యక్రమం ఆదివారానికి 99వారాలు పూర్తి చేసుకుంది. ఆదివారం ముక్కాల శ్రీను వర్ధం తిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు వితరణగా అందజేసిన రూ.4వేలతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు రెండువందల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు నీలి ప్రకాష్ మాట్లాడుతూ..ఇదే విధమైన సంస్కృతితో ముందుకెలితే ఆకలి సంతకు వచ్చే ఆదివాసీలకు సేవ చేసిన వారము అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు పరిటాల రమణ, దొడ్డి సూరిబాబు, గొమ్ముగూడెం చారి, దొడ్డి రమణారావు, దొడ్డ ప్రభుదాస్, భద్రం, కొమారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన రేగా

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంప హాడ్ మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యుడు మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.3కోట్ల వ్యయంతో లక్ష్మీపురం పంచాయతీలో లక్ష్మీపురం నుండి టేకులచెరువు వరకు గల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, రూ.1.5కోట్ల వ్యయంతో డ్రైన్ ప్రారంభోత్సవం, రూ.15లక్షల వ్యయంతో బస్సుతో బస్సు షెల్టర్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీసీ ఎల్‌టీడీ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, ఐటీసీ ఎల్‌టీడీ పీఎస్‌పీడీ హెచ్‌ఆర్‌జీఎం శ్యామ్‌కిరణ్, మేనేజర్ చెంగల్‌రావు, బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలతలతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, స్థానిక సర్పంచ్ సోంపాక నాగమణి, గ్రామకమిటీ అధ్యక్షుడు పోతిరెడ్డి గోవిందరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆవుల రామాంజీరెడ్డి, మాజీ సర్పంచ్ గద్దల ప్రకాష్, వార్డు మెంబర్‌లు పాలెం దివాకర్‌రెడ్డి, తాటి శ్రీను, బందెల వెంకటేశ్వర్లు, తోకల రమణ, కత్తి రమణ, బాధం పుణ్యవతి, చింత వెంకటరామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మేడం రామిరెడ్డి, గ్రామపెద్దలు కామిరెడ్డి రామకొండారెడ్డి, లోకిరెడ్డి పిచ్చిరెడ్డి, కైపు సత్యమరెడ్డి, పేరం వెంకటరామిరెడ్డి, పోతిరెడ్డి బాలిరెడ్డి, పేరం రామాంజీరెడ్డి, దుగ్గ ఆదిరెడ్డి, ఆవుల నాగార్జునరెడ్డి, గడ్డం వెంకన్న, నల్లమోతూ కృష్ణయ్య, పట్టుకూరి లక్ష్మయ్య, చింతా బ్రహ్మారెడ్డి, లోకిరెడ్డి వెంకటరామిరెడ్డి, నుసుము రామకోటిరెడ్డి, పాలెం లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్యశిభిరాలు

*చర్ల, ప్రభాతవార్త :*

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శాఖ వారు ఇంటివద్దనే వైద్యసేవలు అందించే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా వయోవృద్ధులు, దివ్యాంగులు సహాయం కొరకు మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ ద్వారా వైద్య శిభిరాలను చర్ల మండలంలో 8 శిభిరాలను నిర్వహించారు. ఈ తరుణంలో ఆదివారం పూసుగుప్ప, వద్దిపేటలలో నిర్వహించగా ఈ 8 శిభిరాలలో దాదాపు 820 మందికి పరీక్షించి, 620 మందికి డయాబెటిస్, హైపర్ టెంక్షన్ (బీపీ) సర్వే చేశారు. ఇందులో 48 మంది జ్వరంతో బాధపడుతుందడగా వారికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, సీఆర్‌పీ (కంప్లెట్ బ్లెడ్ ఫిక్షర్) వంటి ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేశారు. ఈ వైద్యశిభిరాలకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, జిల్లా వైద్యశాఖాధికారి జే.వీ.ఎల్.శిరీష సహకారంతో అందించారని రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎస్.కాంతారావు తెలిపారు. ఈ శిభిరంలో ఏఎస్ఆర్ చంద్రప్రసాద్, డా.సందీప్, డా.శ్రీధర్, వై.సూర్యనారాయణ, జీ.రాజారెడ్డి, వై.కామేశ్వరరావు, వైద్యసిబ్బంది, మారుతీ కాలేజీ విద్యార్థులు రవి, ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్‌లు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంపాడు,చిలుకూరులో సిసిరోడ్లకు 'నామా'భూమిపూజ

### -ఖమ్మంపాడు అభివృద్ధిలో 'దొండపాటి'దే కీలకపాత్ర



మధిర,అక్టోబర్8(ప్రభాతవార్త

మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఖమ్మం ఎంపి,బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు నామా నాగేశ్వరరావు భూమిపూజలు చేసారు. జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, సీడ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన ఆదివారం ఖమ్మంపాడు, చిలుకూరు గ్రామాలలో పర్యటించారు. తొలుత ఖమ్మంపాడు గ్రామంలో నూతనం గా నిర్మించనున్న సిసిరోడ్లకు ఆయన గ్రామసర్పంచ్ దొండపాటిరుక్మిణమ్మ, డిసిసిబి వైస్‌ఛైర్మన్ దొండపాటివెంకటేశ్వరరావులతో కలిసి భూమిపూజలు చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్నిమౌళికవసతులను కల్పించడంతో పాటు ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను ఎ ్ రి ష ్ ౖ రి ం చ ్ డ ్ ం లో దొండపాటి వెంకటేశ్వరరావు, రుక్మిణమ్మల పాత్రకృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమపథకాలను అమలుచేస్తున్నదన్నారు. అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత సిఎందేనన్నారు. రానున్న ఎన్నికల్లో కొన్ని పార్టీలు అధికారం కోసం ఆచరణలలో వారికి సాధ్యంకాని హామీలను ప్రచారాస్త్రాలుగా చేసుకుని వస్తున్నారని, సంక్షేమఫలాలు ఎప్పటిలాగే ప్రజలకు అందాలంటే మరోమారు కెసిఆర్‌కు మనమందరం మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉన్నదన్నారు. అనంతరం ఆయన చిలుకూరు గ్రామంలో పర్యటించారు. గ్రామాలకు చేరుకున్న నామాకు ఇతర ప్రజాప్రతినిధులకు ప్రజలు,బిఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

### -ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం

### -దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారిమల్ల అంజయ్య, జల్లెల అంజయ్య, జల్లెల ఆంజనేయులు, పులిజల వెంకటయ్యతోపాటు పలువురు తెలుగుపల్లి తండాకు చెందిన 30 మంది పట్టణంలో క్యాంపు కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో వీరంతా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సాదరంగా తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ మండల కార్యదర్శి చాట్ల రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు మాదనబోయిన మల్లయ్య, మైనంపల్లి ప్రవీణ్, బయ్య పెద్దయ్యా, ఏశామోని లింగయ్య, నూనె గోపాల్, నిరంజన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పథకాలుగానే మిగిలిపోతున్న సంక్షేమ పథకాలు

### : టిఎస్‌యు కొండేటి మురళీధర్




తిప్పర్తి, అక్టోబర్08, ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బిసిబంధు, మైనార్టీ బంధు గృహలక్ష్మి,డబుల్‌బెడ్ రూమ్ పథకాలను బిఆర్ఎస్ పార్టీలో ఆర్థికంగా స్థిరపడినవారికి ఇవ్వటం హేయమైన చర్య అని అన్నారు. సంక్షమ పథకాలను పేదలకు అందరికి వర్తింపజేయాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనిట్ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిప్పర్తిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు మొత్తం బిఆర్ఎస్ పార్టీలోని ఆర్థికంగా స్థిరపడిన వారికే వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని పార్టీలకు అతీతంగా గ్రామంలో ఉన్న పేదల బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని నిరుపేదలకు ఎంపిక చేసేవారిని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంటెద్దుపోకడగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిజమైనలబ్దిదారులకు అన్యాయం జరుగుతుందని అందుకే బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాల పైన దళితులు, బిసిలు, మైనార్టీలు, పేదలు అందరు ఉద్యమించి, వచ్చేఎన్నికల్లో ప్రభుత్వానికి కనువిప్పుకలిగే విధంగా చేయాలని, అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేయకపోతే 2023 డిసెంబర్‌లో జరగనున్న ఎన్నికలలో తగుమూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జయచందన్, మహమ్మద్ సోహెల్ జిల్లా సంపత్, రాజేష్, నాగరాజు, సతీష్ రవీందర్, జానయ్య, ఉపేదర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మగౌరవ మహాసభకు తరలివెళ్లిన ముదిరాజ్ సోదరులు

పెద్దవూర, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

పిలిస్తే కాదు తెలిస్తే రావాలి అనే నినాదంతో నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రం నుంచి ఆదివారం హైద్రాబాద్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభకు దాదాపుగా వందమందికి పైగా ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు ముదిరాజుల ఐక్యతను చాటేం దుకు ఒక్కటిగా కలిసి ముదిరాజు సోదరులు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జోగు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ పెద్దవూర మండల అధ్యక్షుడు ఈద వెంకటేష్ ముదిరాజ్, దుగ్యాల వెంకన్నముదిరాజ్, చింతకాయల అయ్యన్నముదిరాజ్, బాలా అంజి ముదిరాజ్, జోగు కోటేష్‌ముదిరాజ్, గుండెబోయిన కాశయ్యముదిరాజ్, తుటిపల్లి శివముదిరాజ్, రాశిక శివముదిరాజ్,బుడిగ రాములుముదిరాజ్, ఇద్దయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.




### తమ్మారపు బద్రిని ఆశీర్వదించిన పోటు



బోనకల్, అక్టోబర్ 08 ప్రభాతవార్త

సిపిఐ మండల సీనియర్ నాయకులు, సీనియర్ పాత్రికేయులు తమ్మారపు వెంకటేశ్వర్లు మనవడు తమ్మారపు బద్రి అన్నప్రాసన మహోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొని బాబును ఆశ్వీరందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మేఘశ్రీ హస్పిటల్ జనరల్ వైద్య నిపుణులు టి.పవన్‌కుమార్, సిపిఐ నాయకులు ఆకెన పవన్, తమ్మారపు భార్గవ్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

### 'కరుణమ్మ'కు ఘననివాళులు



మధిర,అక్టోబర్08(ప్రభాతవార్త

జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ తల్లి కరుణమ్మకు ఖమ్మంపార్లమెంట్‌సభ్యులు నామానాగేశ్వరరావు, రాజ్యసభసభ్యులు వద్దిరాజురవిచంద్రలతో పాటు పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు నివాలులర్పించారు. ఆదివారం మధిరలోని వ్యవసాయమార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటుచేసిన సంస్మరణసభలో మధిర నియోజకవర్గంతో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ తాతామధు,సీడ్స్‌కార్పో.ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబిఛైర్మన్ కూరాకులనాగభూషణం,రైతుబంధుకన్వీనర్ దొండపాటి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథంలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు,బిఆర్ఎస్‌శ్రేణులు పెద్దఎత్తున ఈకార్యక్రమానికి హాజరై నివాలులర్పించారు.

### కాంగ్రెస్‌పథకాలు ప్రజలకు శ్రీరామరక్ష: డా.రాంబాబు



మధిర,అక్టోబర్8(ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బాగంగా ప్రకటించిన ఆరుపథకాలు రానున్న కాలంలో తెలంగాణ ప్రజలకు రక్షగా మారనున్నాయని జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకుడు డా.కోటరాంబాబు అన్నారు. ఆదివారం మధిర మండలం వంగవీడు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రత్యేకించి మహిళలలో సమావేశాలను నిర్వహించి కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన పథకాలను వివరించారు. దేశంలో రాష్ట్రంలో సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలుచేసి నేటి ప్రభుత్వాలకు స్ఫూర్తిగా నిలిచిన తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరునెలల్లోనే ఇచ్చిన హామీలను అమలుచేయడం జరుగుతుందని, ఇందుకు ప్రతి ఇంటికి గ్యారెంటీకార్డును అందించనున్నామన్నారు.




# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త: మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాకుండా జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. తమను చల్లంగా చూడాలని అన్న ప్రాసనలు, వాహన పూజలు, తలీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు, తదితర మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రజనీకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు చింతా నాగరాజు, గంధం వెంగళరావు, బేతంశెట్టి విజయ్‌కుమార్, సంకా వెంకటరామారావులు పర్యవేక్షించారు.

- ఆలయానికి విరాళం: పెద్దమ్మతల్లి దేవాలయానికి త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు అమ్మవారి భక్తులు పాల్వంచ శ్రీనగర్ కాలనీకి చెందిన బుడగం రవికుమార్ సునీత దంపతులు రూ.10,116, సుజాతనగర్ సీతంపేటబంజరకు చెందిన జి.లక్ష్మా నిర్మల, వేణుగోపాల్ నాయక్, దివ్యా దంపతులు రూ.7116 నగదును విరాళంగా అందించారు. ముక్కు నాగబాబు , రాజీస్వరూపదేవి, మట్ట శివప్రసాద్, ఝాన్సీరాణి, రుక్మేష్, విజయ దేవాలయానికి రూ.8 వేలు విలువ చేసే కుర్చీలను అందించారు. పూజల అనంతరం వారికి అర్చకులు ఆశీర్వచనం చేశారు.



- అమ్మవారిని దర్శించుకున్న నల్గొండ జిల్లా జడ్జి, వరంగల్ డీసీపీ : మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని నల్గొండ జిల్లాజడ్జి తిరుపతిరావు, వరంగల్ డీసీపీలు కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందజేశారు.

## ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ పూర్వ ఉద్యోగుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**-హాజరైన ఐటీసీ సీఈవో సంజయ్‌సింగపూర్**

**-భావోద్వేగాలకు లోనైన ఉద్యోగులు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్ పూర్వ ఉద్యోగులు ఆదివారం కళ్యాణికమ్యూనిటీ హాల్‌లో పూర్వ కార్మిక సంఘం నాయకులు పోటు రంగారావు, మారం వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి పూర్వ ఉద్యోగులు వారి కుటుంబసభ్యులతో సహా సుమారు రెండు వేల మంది హాజరయ్యారు. చాలా కాలం తరువాత కలిసిన ఉద్యోగుల కుటుంబాలు బావోద్వేగానికి లోనయ్యారు. అందరూ గత స్మృతులను నెమరవేసుకుంటూ ఈ యొక్క కలయిక పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విందు వినోదాలతో సమ్మేళనాన్ని ఆనందంగా గడిపారు. ఇంత వ్యయ ప్రయాసాల కోర్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నాయకులను అందరూ అభినందించారు. మాజీ ఉద్యోగులను సన్మానించి వారికి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌ధోళ్లే, సంజయ్‌సింగ్, తదితర మాజీ ఐటీసీ ఉన్నతాధికారులు, ప్రస్తుత యూనిట్ హెడ్ సిద్ధార్థమహంతి, జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) శ్యామ్‌కిరణ్, పెద్ద సంఖ్యలో కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వాహన డ్రైవర్‌లకు ఫిట్మెంట్ 30 శాతం ఇవ్వాలి

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యవర్గ సమావేశం ఉమ్మడి జిల్లా సంఘ భవనం నందు జిల్లా అధ్యక్షులు ఎండి.అబ్దుల్ హకీమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎజెండాలో ఉన్న 2023లో పీఆర్సి ముగిసినందున ఐఆర్ 5 శాతం ప్రకటించడం జరిగిందని, ఖమ్మం ప్రభుత్వ డ్రైవర్ల సంఘం తరపున ఫిట్మెంట్ 30 శాతం ఇవ్వాలని ఎండి.అబ్దుల్ హకీమ్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండీ.సలీం, సొసైటీ ముఖ్య సలహాదారుడు కే.కోటేశ్వరరావు, తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎండి.అబ్దుల్ అఖీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వేణుగోపాల్, ముఖ్య సలహాదారులు మామిడి బాబురావు, అసోసియేట్ అధ్యక్షులు రామారావు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వై.వీరారెడ్డి, గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్‌రావు, జి.నాగరాజు, జిల్లా కోశాధికారి ఎస్‌వి ప్రసాద్, కొత్తగూడెం కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, భద్రాచలం కో కన్వీనర్ జి.రాఘవులు, టౌన్ అధ్యక్షులు ఎల్.గంగన్న, ఇతర కార్యవర్గ సభ్యులు జానీ, హరి, నరసింహారావు, సొందు వెంకటేశ్వర్లు, సాదిక్, యాకూబ్ పాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఎండి.రఫీ యుద్దీన్, హుస్సేన్, హైమద్ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఎంపీటీసీ కుంజా నాగేశ్వరరావు

చర్ల, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీలో చర్ల మండలం దేవరపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ కుంజా నాగేశ్వరరావు, మామిడిగూడెం గ్రామానికి చెందిన తోకల దీక్షిత్ చేరారు. వీరిని ఆదివారం భద్రాచలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల పార్టీ అధ్యక్షుడు సోయం రాజారావు, సత్యనారాయపురం పీఏసీఎస్ చైర్మన్ మండపాటి అచ్యుత శ్రీనివాసరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కొనరాజు రాజబాబు, ఉపాధ్యక్షుడు ఐనవోలు పవన్‌కుమార్, మండల నాయకులు తాత రాజు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



## తలసేమియా చిన్నారుల కోసం ఎంపీ నిధులను కేటాయిస్తాం

**-సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో విద్య, వైద్యంకు పెద్ద పీట**

**-సంకల్ప సేవలు బేష్, వారికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది**

**-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త: జిల్లాలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు ఇబ్బందులకు, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. చిన్నారుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఖమ్మం కేంద్రంగా చిన్నారులకు ఒక షెల్టర్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని అనారు. ఆదివారం ఖమ్మం నగరంలోని శ్రీశ్రీశ్రీ హోటల్ నందు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ అనిమియాపై కాన్ఫరెన్స్ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సంస్థ వ్యవస్థాపకురాలు పి.అనిత అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా తలసేమియాపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా సంకల్ప అనిత పని చేస్తుందని, వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు మొదటి నుండి తన సహకారం ఉందని, ఇప్పుడు వారికి మరింత సహకారం అందించేందుకు తనపై పెద్ద బాధ్యత ఉందన్నారు. జిల్లాలో 260 మంది తలసేమియా చిన్నారులకు ఐరన్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఐరన్ మిషన్‌ను తన ఎంపీ నిధుల నుండి ఖర్చు చేసి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మరో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి నిధులను కోరుతామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ఆసుపత్రులను బలోపేతం చేసుకొని వైద్య సేవలను మెరుగు పరుచుకున్నామని, తలసేమియాకు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల దృష్టికి తలసేమియా చిన్నారుల సమస్యలను తీసుకెళ్లి అవి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. జాతీయ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ



ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఎస్.అరోరా మాట్లాడుతూ.. దేశంలో 5 కోట్ల మంది తలసేమియా కారియర్స్ ఉన్నారని, ప్రతి సంవత్సరం 12 వేల మంది తలసేమియా మేజర్‌గా జన్మిస్తున్నారని అన్నారు. వీరికి రక్తం సేకరించడం చాలా కష్టంగా మారిందన్నారు. తలసేమియా జన్యుపరమైన వ్యాధి అని, వివాహానికి ముందు స్త్రీ, పురుషులు హెచ్ఎల్‌పి పరీక్షలు చేయించుకొని తలసేమియాను అరికట్టాలని పిలుపునిచ్చారు. ప్రముఖ సినీ నటుడు అమితాబ్ బచ్చన్ కూడా తలసేమియా కారియర్ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధిని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాధితో బాధపడుతునన చిన్నారులకు ప్రభుత్వాలు అవసరమైన సాయం చేయాలని కోరారు. అనంతరం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వెబ్ సైట్‌ను ఎంపీ రవిచంద్ర ప్రారంభించారు. అంతకుముందు డాక్టర్ జెఎస్ అరోరా తలసేమియా చిన్నారులను పరీక్షించి, వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందుల వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ తలసేమియా సొసైటీ బాధ్యులు గగన్ దీప్ సింగ్, వైద్యులు డి.నారాయణ మూర్తి, సాయి భార్గవ్, లక్ష్మీ దీప, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కోనా వెంకట్, సామాజికవేత్త అనురాధ, సంకల్ప సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచంద్ర, ఉదయ్ భాస్కర్, వంశీ కిరిటీ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జూలూరుపాడు, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** మండల పరిధిలోని భోజ్జతండా గ్రామ పంచాయతీ కార్యాలయం, అన్నారుపాడు పంచాయతీలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయాలను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ప్రారంభించారు. సుమారు రూ.29 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల ప్రజలు ఎమ్మెల్యేకు డీజేలతో కోలాటం, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, శివాలయం చైర్మన్ కొడుమూరి



కోటేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు, సున్నా రంగారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ సర్జన్ అసోసియేషన్ బెస్ట్ సర్జన్‌గా శంకర్‌నాయక్

**కొత్తగూడెం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ సర్జన్ అసోసియేషన్ బెస్ట్ సర్జన్‌గా డాక్టర్ శంకర్ నాయక్ అవార్డును అందుకున్నారు. అమెరికా, జర్మనీ, చైనా, యుగాండాలో అత్యంత మెరుగైన సర్జరీలు చేసినందుకు ఈ అవార్డు దక్కింది. కొత్తగూడెం ముద్దుబిడ్డకి అవార్డు దకనకడం పట్ల నియోజకవర్గ ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ సర్జన్ అసోసియేషన్ సమావేశంలో బెస్ట్ సర్జన్‌గా ప్రముఖ డాక్టర్ శంకర్ నాయక్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమెరికా, జర్మనీ, చైనా, యుగాండాలో అత్యంత కీలక సర్జరీలు చేయడం వల్ల మన తెలంగాణ రాష్ట్రంలో బెస్ట్ సర్జన్‌గా 2023 అవార్డు దక్కింది చాలా సంతోషకరం ఇప్పటికే నేను తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలలో, విదేశాలలో కూడా చాలా సర్జరీలు చేశాను. ముందు ముందు కూడా చేస్తానని నా వృత్తి నాకు దైవంతో సమానమని అన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు : ఎస్సై

**ములకలపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అమాయక ప్రజలను, యువకులను లక్ష్యం చేసుకుని ఎక్కువ డబ్బు సంపాదించుకోవచ్చని ఆశలు రేకెత్తించే బెట్టింగ్ నిర్వాహకులు ప్రజలను మోసగిస్తే కఠినంగా శిక్షలు ఉంటాయని ఎస్సై సాయికిషోర్‌రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుతం ఐసీసీ క్రికెట్ బెట్టింగ్ ప్రపంచకప్ 2023 నేపథ్యంలో ములకలపల్లి మండలంలో ప్రత్యేక పోలీసు



బృందాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచి విస్తృత తనిఖీలు చేస్తున్న ట్లు తెలిపారు. అమాయకుల బలహీనత ఆసరాగా చేసుకుని బెట్టింగ్‌కు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించేదిలేదని, ములకల పల్లిలో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు తాటి పరామర్శ

**ములకలపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మండలంలో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. మండలంలోని కమలాపురంలో గద్దల రమ్య 9వ తరగతి చదువుతూ లంగ్స్ సంబంధిత వ్యాధితో మృతిచెందింది. తాటి ఆమె నివాసానికి వెళ్లి రమ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా ములకలపల్లిలో మాజీ కోఆప్షన్ సభ్యులు జిలాని ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ముదిగొండ శ్రీనివాస్, గంటా శ్రీను, నవీన్, సత్యం, ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జహీర్, ఖాదర్‌బాబా, రాము తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో "మరో అబ్బాయి" సినిమా

**పాల్వంచ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



భద్రాద్రి సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రేమకు స్వాగతం, ఓ పిల్ల నీ వల్ల, ఒక్కడే కానీ ఇద్దరు లఘు చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించిన ఎస్‌కే సాజిద్ గుంటూరు జీ మా టీమ్ సభ్యుల్లో ఒక్కరైన సాజిద్ పలు సినిమాల్లో బిజీగా మారిపోయారు. అందులో ఒకటి ఇష్టమే కానీ కష్టం అని టైటిల్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు రాజమౌళి దర్శకత్వం వహించిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాట రచయిత ఆస్కర్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా ఇష్టమే కానీ కష్టం సినిమా టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. భద్రాద్రి సినీ క్రియేషన్స్ బ్యానర్ అధినేత నాగరాజు చింతమళ్ల మాట్లాడుతూ... మా బ్యానర్ నుంచి సాజిద్ కాకుండా ఇంకా మరో ఇద్దరు రెండు కొత్త సినిమాలకు దర్శకత్వం వహిస్తున్నారు. సాజిద్ దర్శకత్వం వహిస్తూ హీరోగా నటించిన చిత్రం లవ్‌కామెడీ హర్రర్ ఈ కథ సాగుతుంది. ఇది తను ఇంకా మరెన్నో చిత్రాలతో బిజీ అయి ఉన్న స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.



## నవరాత్రి ఉత్సవాలకు భూమిపూజ

**పాల్వంచ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతీ సంవత్సరం లాగా ఈ ఏడాది కూడా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో భూమిపూజ జరిగింది. ఈ నవరాత్రి ఉత్సవాల్లో ఊరంతా బాగుండాలి, రాష్ట్రం అంతా బాగుండాలి, దేశమంతా బాగుండాలి, అంతా సుభిక్షంగా ఉండాలని చెప్పి పూజలు చేయుట హోమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, మంగారావు, దోమల ప్రవీణ్, సంపత్, మంత్రి మాలే రాజేష్, బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, రాము, చుండూరి శ్రీనివాస్, వీరస్వామి, మంత్రి గోపాల్ రెడ్డి, డెకరేషన్ రమేష్, తాటిపల్లి ఉమా పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు వాటర్ ప్యూరిఫైయర్ వితరణగా అందజేశారు. రోటరీ క్లబ్ డీపీడీజీ అబ్రహం, ఏజీ సిరిమల సత్యనారాయణ, డాక్టర్ ప్రసన్నకుమార్, కేవీచలం, జీవీబీ ప్రసాదరావు, పాపయ్య, ఉండేటి ఆనంద్‌కుమార్, పేరం



సుజాతలు పాల్గొన్నారు. భద్రాచలం రోడ్ బీడీసీఆర్ ఏరియా ఆఫీసర్ ఆర్కే మీనా మాట్లాడుతూ... రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్‌ను అందించడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ గౌరవ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

## సరోజిని ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



బత్తుల సరోజిని ట్రస్టు ఆధ్వర్యంలో జ్యోతి అనాధాశ్రమంలో ఆదివారం అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని దివ్యాంగులకు, వృద్దులకు ట్రస్టు చైర్మన్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, సభ్యులు డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ వెంకటేలు పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జ్యోతి అనాధాశ్రమం నిర్వాహకులు జ్యోతి, ట్రస్టు సభ్యులను అభినందించారు.

## పది కేజీల గంజాయి పట్టివేత

**పాల్వంచ క్రైం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సులో అక్రమంగా తరలిస్తున్న పది కేజీల నిషేధిత గంజాయిని పాల్వంచ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలు తనిఖీల్లో భాగంగా ఆర్టీసీ బస్సును చెక్ చేయగా అనుమానా స్పదంగా ఉన్న వ్యక్తిని చెక్ చేయగా అతని వద్ద ఉన్న పది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం




**- దళిత సర్పంచ్‌నైనా తనకు అవమానం జరిగిందని ఆవేదన**
**- బుజ్జగించేందుకు ప్రయత్నించిన ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమా**

**సుజాతనగర్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. రూ.38 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబుతో కలిసి ప్రారంభించారు. సుజాతనగర్ సర్పంచ్ సీకా కృష్ణవేణి ప్రోటోకాల్ ప్రకారం తన ఫోటో లేకుండా, తనను పిలవకుండా సెంట్రల్ లైటింగ్‌ను ఎలా ప్రారంభిస్తారని కార్యక్రమం జరుగుతుండగా నేలపైన కూర్చొని నిరసన తెలిపారు. ఒక దళిత సర్పంచ్ అయిన తనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమా ఆమెను బుజ్జగించి వేదిక మీదకు కూర్చోబెట్టారు. వేదిక మీద సైతం ఆమె మాట్లాడుతూ... ఒక మహిళా దళిత సర్పంచ్‌నైనా తనను అవమానించారని, దీంతో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కేవలం సెంట్రల్ లైటింగ్ ప్రారంభించేది మాత్రమే అధికారిక కార్యక్రమం అని స్టేజి ఏర్పాటు చేసిన కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం అని మీరు స్టేజి మీద మాట్లాడవద్దు అనడంతో మరి కార్యక్రమానికి నన్ను పిలిచి ఎందుకు అవమానించారని స్టేజి దిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గం అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిందన్నారు. సుజాతనగర్ గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం తన కల అని, అది ఈ రోజు నెరవేరిందని అన్నారు. వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోనే అగ్రగామిగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ఉమ్మడి జిల్లాలో పదికి పది నియోజకవర్గాలు గెలుచుకొని ఆయనకు బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యతను మన ఉమ్మడి జిల్లా ప్రజలపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేందర్‌రావు, బత్తుల వీరయ్య, భూక్యా రాంబాబు, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మీ, ఎంపీటీసీలు బత్తుల మానస, గణేష్, పెద్దమళ్ల శోభారాణి, తులసిరెడ్డి, లావుడ్యా సత్యనారాయణ పాల్గొన్నారు.





## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన సోమవారం నాడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని డీఆర్‌వో రవీంద్రనాథ్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని డీఆర్‌వో పేర్కొన్నారు.

## కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**- 450 మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే వనమా**

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**





సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని, ప్రతీ పేదవాడికి సొంతింటి కల సాకారం చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డులో ఆదివారం మండలంలోని సుమారు 450 మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు లబ్ది చేకూర్చడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు నా దేవుళ్లని, నేను పూజారినని అన్నారు. కొందరు డబ్బులు సంచులతో ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నారని, వారి నుంచి తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్, ఎంపీడీవో రమేష్, ఎంపీవో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు కొల్లు పద్మ, స్వాతి, బాబురావు, మూర్తి, కో ఆప్షన్ మెంబర్ జక్కుల సుందర్, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్ని రంగాల్లో మైనార్టీల అభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

**-మణుగూరులో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :** అన్ని రంగాల్లో మైనార్టీల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కేంద్రంలోని జెడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్ని రకాలుగా అండగా ఉంటుందని అన్నారు. మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**మణుగూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ప్రభుత్వ విప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :** అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శనీయంగా తయారు చేస్తామని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులకు, కమ్యూనిటీ హాల్స్‌కు శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని అందంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. నాయుడుకుంట మినీట్యాంక్ బండ్‌పై సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాలుగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి: ఐఎఫ్‌టియు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలో మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 1000 మంది కాంట్రాక్ట్ కార్మికులు సూర్యుడు ఉదయించక ముందు లేచి పట్టణాల పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుంటేవ కనీసం వారికి వచ్చే వేతనాలు సరిపోక కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని, కావున పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో ఉంచుకొని వారి వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టియు ఖమ్మం నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం రామ నర్సయ్య విజ్ఞాన్ కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కంకణాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ పర్మినెంట్ చేస్తామని చెప్పి 9 సంవత్సరాలు దాటిన ఈనాటికి అతిగతి లేదని వారు ఆరోపించారు. ఈనెల జీతాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున మున్సిపల్ అధికారులు జీతాలతో పాటు మేడే కానుక ప్రకటించిన రూ.1000 కూడా 5నెలల జీతంతో కలిపి వేయాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పీఆర్సీ కమిటీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని వాదు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, నగర కార్యదర్శి దున్న గురవయ్య, ఉపాధ్యక్షులు నారాయణ, నగర్ నాయకులు కాంతయ్య, పార్థు, మోహన్‌రావు వీరబాబు, దేవ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 13న తెలంగాణ రెజ్లింగ్ క్రీడాకారుల జట్టు ఎంపిక

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



ఈ నెల 13వ తేదీన హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రెజ్లింగ్ క్రీడాకారుల జట్టును ఎంపిక చేయనున్నట్లు తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ హఫీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, సంయుక్త కార్యదర్శి కాశీహుస్సేన్‌లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఈ ఎంపికలు ఉంటాయని, పురుషుల ఫ్రీ స్టైల్ విభాగంలో కేజీ 57,65,74లు, గ్రీకో రోమన్‌లో 60,87,130 కేజీలు, మహిళల విభాగంలో 53,57,68,76 కేజీల విభాగంలో మాత్రమే ఎంపికలు ఉంటాయని, వీటిలో ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను ఈ నెల 25 నుంచి గోవాలో జరిగే జాతీయ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున ఎంపిక చేయడం జరుగుతుందని, ఔత్సాహిక క్రీడాకారులు ఒరిజినల్ డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు.

# కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ చారిత్రాత్మక నిర్ణయం

**- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** ఉమ్మడి రాష్ట్రంలో అనేక బాధలు పడుతున్న, కాంట్రాక్ట్ అధ్యాపకులు ను తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత క్రమబద్ధికరణ చేయటం అనేది కాంట్రాక్ట్ ఉద్యోగుల చరిత్రలో గొప్ప సంఘటన అని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం పట్టణంలోని ఎస్ బి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన విద్యారంగంలో నూతన అధ్యాపక పాత్ర అనే అంశంపై జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న సుమారు 4000 మంది కాంట్రాక్టు లెక్చరర్స్ ను క్రమబద్ధీకరించడం జరిగిందని తెలుపుతూ, క్రమబద్ధీకరించబడ్డ నూతన అధ్యాపకులు అందరూ విద్యారంగం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అలాగే ఇంకా క్రమబద్ధీకరుణకు జరగని కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సదస్సులో విద్యావేత్త ఆర్ జె సి కృష్ణ విద్యా వేత్తలు డాక్టర్ అందే సత్యం, అధ్యాపక నాయకులు డాక్టర్ కుతుంబాక శ్రీనివాస్, వాసిరెడ్డి శ్రీనివాస్, నయీమ్ పాషా, సతీష్, గణేష్ తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్, రాష్ట్ర జిల్లా నాయకులు కాసాల నాగేశ్వరావు, డాక్టర్ వి శ్రీనివాస్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లా నాయకులు కొండా వినోద్ బాబు, పోలూరి మురళీకృష్ణ, నందికోండ వెంకన్న, టీ. జాన్ పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా టీ.జీ జె.ఎల్. ఏ 475 నూతన కమిటీ ఈ సమావేశంతో ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఐ. కృష్ణార్జునరావు, అధ్యక్షులుగా గుమ్మడివ మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోలూరు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొండ వినోద్ బాబు, కోశాధికారిగా కె భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా రజియా, కంచర్ల శ్రీకాంత్, షాహీనా బెగం, జి నరసింహారావు తదితరులతో పూర్తి కమిటీని ఎన్నుకున్నారు.






## ఖమ్మంలో సీసీ రోడ్లు అడిగి మరీ వేసాం

**-అన్ని డివిజన్‌లలో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా డ్రైయిన్ల నిర్మాణ పనులు ప్రారంభించాం**

**-అదే నమ్మకంతో మూడవ సారి గెలిపించాలని కోరుకుంటున్నా**

**-ఇంకా మరిన్ని నిధులు తీసుకొస్తాం**

**-అభివృద్ధి చేతకానీ వాళ్లు మాటలే చెప్తారు .. నేను కేవలం చేతులు మాత్రమే చేస్తా**

**-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరం 20వ డివిజన్ రామ చంద్రయ్య నగర్ నందు కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మీ జస్వంత్ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇప్పటికే ఖమ్మం నగరం వ్యాప్తి చెందిందని, అక్కడ ప్రజలకు కూడా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. కార్పొరేషన్‌లోని డివిజన్‌లలో ప్రజల విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్లు అడిగి మరీ వేసామని, అన్ని డివిజన్‌లలో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా డ్రైయిన్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. సహజంగా ప్రజలు ముఖ్యంగా కోరుకునేది రోడ్లు, డ్రైయిన్లు, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ దీపాలు ఇలా కనీస సౌకర్యాలు మాత్రమే అని, అవన్నీ నేనే అడిగి మరి చేయించిన అని, అవసరం ఉన్న ప్రతి చోట్ల రోడ్లు వేశామని అన్నారు. ఇంకా మరిన్ని నిధులు తీసుకొస్తామని, చేయాల్సిన అభివృద్ధి ఉందని, ఇది నిత్య ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. నాపై ఉన్న నమ్మకంతో రెండు పర్యాయాలు గెలిపించారని, అదే నమ్మకంతో మూడవ సారి గెలిపించాలని కోరుకుంటున్నానని, మీ నమ్మకాన్ని నిలబెట్టుకుని ఖమ్మంను ఆదర్శమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నా అన్నారు. అభివృద్ధి చేతకానీ వాళ్లు, ఏమీ చేయడం రాని వాళ్లే మాటలు చెప్తారని, నేను కేవలం చేతలు మాత్రమే చేస్తానని, అది ప్రజలందరికీ తెలుసు అని, నేను చేస్తున్న అభివృద్ధికి అడ్డుపడాలని, కాళ్లలో కట్టెలు పెట్టాలని ఇక్కడ చాలా మంది విశ్వ ప్రయత్నం చేసి విఫలయత్నం చేశారని అన్నారు. నాపై నమ్మం, ప్రేమ చూపినందుకు సర్వదా కృతజ్ఞుడని, మీరు చూపించిన అభిమానాన్ని అభివృద్ధి రూపంలో మీకు కనుకగా ఇస్తానని చెప్పారు. ఈ సమ్మేళనంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్ అళ్ళ నిరిషా రెడ్డి, స్థానికులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరల పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరలను 23వ డివిజన్‌కు సంబంధించిన మహిళలకు ఆదివారం ముస్తఫా నగర్‌లో గల బీసీ హాస్టల్, శాంతినగర్ కాలేజీ నందు 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్, 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్ లీనా కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ ఇలియాజ్ పాషా, కార్యదర్శి జీవీవీఎల్ నర్సింహారావు, నాయకులు లాలా, సలీం, కరీముల్లా, షకీనా, జాన్సీ, సుభద్ర, ఆర్బీ మహేశ్వరి, రేష్మ, 48వ రేషన్ డీలర్ వీరభద్రరావు, 17వ రేషన్ డీలర్ హరి, అంగన్వాడీ టీచర్ విజయ పాల్గొన్నారు.

## సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్‌కు సూపర్ క్లబ్ అవార్డు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్‌కు సూపర్ క్లబ్ అవార్డు వచ్చింది. క్లబ్ అధ్యక్షులు తెలుకుంట్ల ఓంకార్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు తీసుకున్నారు. క్లబ్‌కి, ప్రెసిడెంట్‌కి అవార్డులు వచ్చినందుకు క్లబ్ సభ్యులు సహాయ సహకారాలు అందించిన క్లబ్ సభ్యులకు, కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించిన దాతలు అందరికీ సాయి గణేష్ నగర వాసవి క్లబ్ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ఉద్యోగ భద్రత కల్పించండి




## విలేకరుల సమావేశంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఆవేదన

**ఖమ్మం, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ 8 నండి 10 గ్రామపంచాయతీ పనులను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలను, గ్రామపంచాయతీ ఆదాయ వ్యయాలను ఎప్పటికప్పుడు కంప్యూటీకరణ చేస్తూ ప్రభుత్వ వెబ్సైట్లో నమోదు చేస్తూ సమయపాలన, సెలవులు లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న మాత్రమను గుర్తించి, ప్రభుత్వం ఆదుకోవాలని, పేస్కేల్ తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ జిల్లా అధ్యక్షులు గుర్రం చెన్నారావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రం చెన్నారావు, గేరా తిరుపతిరావులు మాట్లాడుతూ ... 2014 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ టెక్నికల్ వ్యవస్థలో 32 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, 1619 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, ఖమ్మం జిల్లాలో ఒక ప్రాజెక్టు మేనేజర్, 77 మంది కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ 8 నుండి 10 గ్రామపంచాయతీలకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి కావలసిన సమాచారాన్ని నివేదికలను ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా అందజేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన పల్లె ప్రగతి, హరితహారం, జనన మరణ ధ్రువీకరణలు, భవన నిర్మాణం, ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్సులు, నెలవారి ఆసరా పెన్షన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు, పంచాయితీ కార్యదర్శులు చేసిన పనులన్నింటినీ కుటుంబ, బంధువుల సంబంధాలన్నీ వదిలేసి, సెలవులు, సమయపాలన లేకుండా ప్రభుత్వం వెబ్సైట్లో నమోదు చేస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. మా సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు విన్నవిస్తూ... గత పది రోజులుగా సమ్మె చేస్తున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ మా సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు గుగులోతు సరిత, బండారుపల్లి క్రాంతి, కోశాధికారులు ఏపూరి రామారావు, తాళ్లూరి అనూష, ప్రచార కార్యదర్శి ఏలూరు రాజేశ్వరి, సంయుక్త కార్యదర్శులు జి రజిని, గంట నరేష్, గాదేపల్లి శ్రీలత, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో జిల్లాస్థాయి చెస్ పోటీలకు సెలక్షన్స్ ప్రారంభం

**ఖమ్మం, అక్టోబర్ 08, ప్రభాతవార్త :**



ఖమ్మంలోని త్రివేణి స్కూల్ లో జిల్లా చెస్ అసోసియేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ ప్రారంభ అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, ఇంటర్నేషనల్ రేటింగ్ ప్లేయర్ గోపి కృష్ణ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చెస్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుతుందని లాజికల్ థింకింగ్ క్రియేటివిటీ అవుతాయని తెలిపారు. ఈ పోటీల్లో అండర్ 15 విభాగంలో రాష్ట్రస్థాయికి నలుగురు బాలికలను నలుగురు బాలురలను ఎంపిక అయిన విజేత లను నేడు ప్రకటిస్తారని తెలిపారు.




## మణుగూరును రెవెన్యూ డివిజన్ చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :*
మణుగూరును రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త, అమ్మానాన్న వృద్ధాశ్రమ నిర్వాహకులు భూక్య ప్రసాద్ ఆదివారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దీక్ష నిర్వహించారు. జానంపేట, అనంతారం, మొండికుంటలను మండల కేంద్రాలుగా ప్రకటించాలని కోరారు. ఈ దీక్షకు పలువురు మద్దతు తెలిపారు.

## కుల ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు

*అశ్వాపురం,అక్టోబర్08,ప్రభాతవార్త.*



మండలంలో నిర్మించనున్న కుల ఆత్మగౌరవ భవననిర్మాణాలకు నేడు(సోమవారం) ప్రభుత్వవిప్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపనలు చేయనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ తెలిపారు. 25లక్షల రూపాయల అంచనా వ్యయంతో యాదవ, 25లక్షల రూపాయలతో బంజారా, 50లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎస్టీ కుల ఆత్మగౌరవ భవననిర్మాణాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## అర్హులకే దళిత,బీసీ బంధు వర్తింపజేయాలి

*అశ్వాపురం,అక్టోబర్08,ప్రభాతవార్త.*




మండలంలో అర్హులకే దళిత,బీసీ బంధు వర్తింపజేయాలని టీజేఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కేసీఆర్ ఓట్లకోసం పథకాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే దళిత బంధు,బీసీ బంధు వర్తింప జేస్తున్నారని దుయ్యబట్టారు.సకలజనులు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో కేవలం అధికార పార్టీకిచెందిన వ్యక్తులకే పథకాలు అందజేస్తూ అర్హులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు.తక్షణమే జిల్లా కలెక్టర్ పథకాలపై దృష్టి సారించి అర్హులకే వర్తింపజేయాలని కోరారు.

## కార్పొరేటర్ లీన సాల్మన్ రాజు జన్మదిన వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*
బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్ లీన సాల్మన్ రాజు జన్మదిన వేడుకలను పార్శిబంధం సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షులు అమరగని వెంకన్న, ప్రధాన కార్యదర్శి అల్లం దుర్గారావు, నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నగర ప్రచార కార్యదర్శి పాల్వంచ కృష్ణ, డివిజన్ ఉపాధ్యక్షులు సిద్ధ సాహెబ్, గడ్డం శ్రీను, మహిళా కార్యదర్శి పాల్వంచ విజయ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-మణుగూరు గడప గడపకు**

**కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :*
మణుగూరు మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా వెంకటపతినగర్, విప్పల సింగారం, చెరువు ముందు సింగారం గ్రామాల్లో పాయం పాదయాత్ర నిర్వహించి 6 గ్యారంటీ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం కోసం 6 గ్యారంటీ పథకాలు తీసుకురావడం




జరిగిందన్నారు. అన్ని వర్గాల అభివృద్ది ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అవుతుందన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, అన్ని గ్యారంటీ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ రావు, సామా శ్రీనివాసరెడ్డి, పుచ్చకాయల శంకర్, కనకయ్య, వెంకట్రావ్‌గౌడ్, సుబ్బారెడ్డి, జీవరత్నం, పాల్వంచ రాములు, మాదడి రాజేష్, మధుకుమార్, వెంకన్న, కటుకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం పేరుతో ప్రజాధనం వృధా

**-ఎన్నికల పథకాలు ఎన్ని పెట్టిన వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహమ్మద్ జావేద్**

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*
సంక్షేమం పేరుతో ప్రజాధనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకే పంచిపెడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెష్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా వివిధ రకాల పథకాల పేరుతో బిఆర్ఎస్ కార్యకర్తలను మేపుతోందని విమర్శించారు. దళిత బంధు, బీసీ ఋణాల చెక్కులు పంపిణీలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై అఖిలపక్ష ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన చేపడుతున్న ప్రతిపక్షాలపై అక్రమ కేసులు




బనాయించడం నియంతత్వానికి నిదర్శనమని అన్నారు. దీన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ లేకుంటే కేసీఆర్ కుటుంబానికి మంత్రి పదవులు వచ్చే కావు అనే విషయం గుర్తు చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మ్యానిఫెస్టను బీఆర్ఎస్ కాపీ కొట్టిందని, కేటీఆర్ సోయి లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పే పార్టీ కాదని, బీఆర్ఎస్‌ల ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వదని స్పష్టం చేశారు. జిల్లాలో మంత్రి చేసిన అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికే ప్రగతి బజన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో పదేండ్లుగా అధికారంలో ఉండి మోసం చేశారని ఆరోపించారు. జర్నలిస్టులకు ఇండ్లు పంపిణీ చేస్తామని మభ్య పెట్టారని, ఏ ఒక్క వర్గం వారు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలో సుఖంగా లేరని అన్నారు. కాంగ్రెస్ అధికారంఓలకి రావడం ఖాయమని, ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, జిల్లా సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ఉద్యోగుల విభాగం వారి ఆత్మీయ సమ్మేళనం



*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*
ఖమ్మం నగరం ఎన్ఎస్పి క్యాంప్‌లోని డిపిఆర్సి భవనం నందు జిల్లా పద్మశాలి ఉద్యోగుల విభాగం వారి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సభ అధ్యక్షులు రచ్చ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతిభ గల నిరుపేద పద్మశాలి విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఆరోగ్యం సరిగా లేని వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, అతిధులుగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు 24వ డివిజన్ కార్పొరేటరు కమర్తపు మురళి, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాల నుండి ప్రతిబగల నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్, నోటు పుస్తకాలు అందిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటికి ఉద్యోగ విభాగం, మహిళా విభాగం, యువజన విభాగం, విశ్రాంతి ఉద్యోగ విభాగం సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పద్మశాలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారిని రాజకీయంగా ఎదగడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉద్యోగ విభాగం ప్రధాన కార్యదర్శి దునక వెంకటేశ్వర్లు, అంచె నాగరాజు, కుసుమ నాగేశ్వరరావు, దుస్సా జగదీష్, పెండం జనార్ధన్, బండారు శ్రీను, దుస్సా సత్యనారాయణ, పిల్లలమర్రి కొండలరావు, పులిపాటి సంపత్, చందా వీరభద్రం, పారుపల్లి సత్యనారాయణ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో తిరోగమనంలో ఇల్లెందు వలసవాదులు: ఎమ్మెల్యే

-భారస పాలనలో ఇల్లెందు ముఖచిత్రం మారిపోయింది-నియోజకవర్గ అభివృద్ధిలో సీఎం, మంత్రుల చొరవ మరువలేనిది

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: తొమ్మిదేళ్ల క్రితం ఇల్లెందు ప్రస్తుత ఇల్లెందును చూసి వలసవెళ్లిన వారంతా నేడు ఇల్లెందు అభివృద్ధిని తిరోగమనంలో ఉన్నారని ఇదంతా భారస హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవేనని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు. ఆదివారం ఇల్లెందు పురపాలకం పరిధిలో సుమారు రూ.83.66కోట్ల పైచిలుకు నిధులతో పలు ప్రారంభాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పట్టణంలోని జేకే కాలనీలో వెజ్,నాన్‌వెజ్ మార్కెట్, 100 పడకల ప్రభుత్వ వైద్యశాల, పలువార్డుల్లో మురుగుకాలువలు, సీసీ రహదారులు, నిర్వాసిత కాలనీలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, మల్టీయుటిలిటీ సెంటర్, మోడల్ మార్కెట్ మొదలైన అభివృద్ధి పనులకు సంబందించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ల సహాయ సహకారాలతో ఇల్లెందు పురపాలక అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎన్నోఎళ్లుగా ప్రజల ఆకాంక్షైన బస్‌డిపో ఏర్పాటును సైతం



పూర్తి చేసుకున్నామన్నారు. సమైఖ్యాంధ్ర పాలనలో నిధులన్నీ ఆంధ్రా ప్రాంతానికి మళ్లడంతో చారిత్రాత్మకమైన ఇల్లెందు అభివృద్ధి కుంటుపడిందని దాంతో ఎంతో మంది వలసెళ్లి పోయారని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలోనే ఇల్లెందు పట్టణం ఎంతో అభివృద్ధి చెందిన పట్టణంగా మారిందని అందుకు ఇల్లెందు పురపాలక వర్గం ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, వైస్ ఛైర్మన్ జానీపాష, కౌన్సిలర్లు, అధికారుల చొరవ ఎంతో ఉందన్నారు. ఇల్లెందు ప్రాంత అభివృద్ధిని కొనసాగించాలంటే ప్రజలు వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ఓట్ల ద్వారా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇల్లెందు పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి రూ.కోట్లాది



రూపాయలను కేటాయించి ఇల్లెందు నియోజకర్గ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునం దించిందన్నారు. దేశంలో ఎక్కడాలేని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు పరిచి ప్రతి ఒక్కరికి అందేలా సీఎం చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ప్రజలందరూ భారస ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్దంగా ఉన్నప్పటికీ ప్రతి పక్షాలకు తగిన గుణపాఠం చెప్పేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, వైస్ ఛైర్మన్ జానీపాష, వార్డు కౌన్సిలర్లు, పట్టణ, మండల కమిటీ నాయకులు, పురపాలక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన సీఎంవో



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియా వైద్యశాలను సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత తనిఖీ చేశారు. ఆదివారం ఏరియా వైద్యశాలకు చేరుకున్న ఆమె వైద్యశాలలోని వార్డులను, ఎక్స్‌రే గదిని, ఔట్ పేషెంట్ రోజువారి వివరాలను, రక్త, మూత్ర పరీక్ష విభాగాన్ని, స్టోర్‌రూమ్ తదితర విభాగాలను పరిశీలించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏరియా వైద్యశాల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించొద్దని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. వైద్యశాల నిర్వహణ, సిబ్బందితీరు విషయంలో అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని పలు సలహాలు, సూచనలను ఇచ్చారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవంటు పేర్కొన్నారు. అనంతరం ఏరియాలో పర్యటించిన సీఎంవో సుజాతను ఏరియా జీఎం, వివిధ విభాగాధిపతులు, వైద్యశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్యోటుజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, ఏజీఎం గిరిధర్, ఇంజనీర్ నర్సింహారాజు, డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, పర్చేజ్ అధికారి దిలీప్ కుమార్, డాక్టర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సహకారం



ఇల్లందు,అర్బన్,అక్టోబర్08,ప్రభాతవార్త: చిన్ననటటి స్నేహితుడైన బొల్లెందు నాగరాజు ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.స్నేహితుడి మృతికి సంతాపం తెలుపుతు ఆదివారం 21 ఫిట్ ఏరియాలో వారి ఇంటో జరిగిన దశదిన కర్మ కార్యక్రమునికి హాజరైన మృతుడు నాగరాజుతో 1995-96 వరకు సింగరేణి హైస్కుల్ నందు ఇంగ్లీస్ మీడియ చదుకున్న తోటటి స్నేహితులు నాగరాజు ఏకైక కుమారుడు శౌర్య పేరిట రూ.2లక్షలను ఫిక్సిడ్ డిపాజిట్‌చేశారు.అవదలో ఉన్న కుటుంబబాన్ని అందుకోటం కంటే గొప్ప స్నేహహస్తం మరోకటి లేదన్నాని నాగరాజు స్నేహితులను స్థానిక పెద్దలు కొనియాడారు.

## రైతులకు యంత్ర పరికరాల అందజేత



ఇల్లందు,అర్బన్ అక్టోబర్08, ప్రభాతవార్త: సబ్సిడీ పై అందజేసే రైతులకు సంబంధించిన యంత్ర పరికరాను ఎమ్మెల్యే హరిప్రియ చేతుల మీదుగా రైతులకు ఐకేపీ కార్యాలయంలో పంపిణిచేశారు.శనివారం ఏపీఎం దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులకు తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న ఆర్థిక చేయూత,రైతు సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవన్నారు.అనంతరం రూ.10లక్షతోనిర్మించ తలపెట్టిన మండల సమాఖ్య సమావేశ మందిరానికి శంఖుస్థాపన చేశారు.ఇదిఇలా ఉండగ ఏపీఎం దుర్గారావు మాట్లాడుతూ,కస్టమ్ హైరింగ్‌సెంటర్ నుంచి ట్రాక్టర్ మైజ్ సెల్లర్,రోటవేటర్,కల్టివేటర్,ఫ్లస్‌తైవాన్,పవర్ ప్రెయరులను తక్కువ ధరలకే రైతులకు అందించటం జరిగిందన్నారు.భవిష్యత్తులో సైతం ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు,సిబ్బంది,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో రాష్ట్రంలోనే ఎత్తేన అమరుల స్తూపం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ ఇల్లెందులో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అమర వీరుల స్తూపాన్ని నిర్మించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక జేకేకాలనీలో అమరవీరుల స్తూపం నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరిసింగ్‌తో కలసి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1969లో ప్రారంభమైనమలి దశ ఉద్యమాన్ని ప్రారంభించిన కేసీఆర్ బంగారు తెలంగాణే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించి కల వేరవేర్చారని తెలిపారు. ఈ ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం అర్పించారిని అటువంటి వారి జ్ఞాపకార్థంగా ఇల్లెందులో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా స్తూపాన్ని నిర్మించేందుకు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ ముందుకు రావడం గొప్పవిషయమన్నారు. స్తూపం నిర్మాణానికి సంబందించి పూర్తి ఖర్చును ఎమ్మెల్యేనే భరాయిస్తున్నారని స్పష్టం చేశారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ఇల్లందు,అర్బన్,అక్టోబర్8, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ చిత్తుచిత్తుగా ఓడిపోక తప్పదని మాజీ ఎమ్మెల్యే,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య అన్నారు.ఆదివారంగడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగం మండలంలోని ఇంద్రానగర్ పంచాయతీలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంకు ముందు గుడిలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన గెలిచేది వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.ఈ కార్యమంలో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంబించిన జీఎం

ఇల్లందు,అర్బన్,అక్టోబర్, ప్రభాతవార్త: ఇల్లందు ఏరియా 24 ఏరియా సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించే క్రికెట్ పోటీలను స్థానిక జీఎం జాన్ ఆనంద్ ఆదివారం ప్రారంబించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,ఈ పోటీల్లో ఇల్లందు,మనుగురు ఏరియాకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నట్ల తెలిపారు.పోటీల్లోగెలుపు ఓటము సహజమని ఈ పోటీలో జీవితంతో ఎదురగు కష్ట,నష్టాలను చూపిస్తాయన్నారు.పోటీల్లో ఎంతటి ప్రతిభ,ఓర్పు,నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారో జీవితంలో సైతం అంతే ఓర్పున,సహన కలిగి ఉండాలన్నారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను కంపెని స్థాయి పోటీలకు ఎంపికచేయంం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువిభాగాల అధికారులు మల్లయ్య,మోహన్‌రావు, శ్రీనువాసు,అంజిరెడ్డి,యాసఫ్,సాయిస్వరూప్,బాలాజీ,,సిబ్బంది,క్రీడాకారు లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు

*దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తు గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రం దమ్మపేటలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అద్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మండలానికి చెందిన ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ క్రమంలో పలువురు మాట్లాడుతూ రాబోయే రెండు నెలలు చాలా క్లిష్టమైనవని జిల్లాలో మన ముఖ్య నాయకులైన తుమ్మల నాగేశ్వరరవు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి తదితరుల



నిర్ణయం మేరకు అశ్వారావుపేట నియోజవకర్గం నుండి టిక్కెట్ ఎవరికి కేటాయించినా ఆ అభ్యర్థి గెలుపుకోసం మనమంతా కలిసి పనిచేయాలని తీర్మానించుకున్నారు. హస్తం గుర్తు గెలుపే మన లక్ష్యమని అన్నారు. అహాంకార పూరిత కెసిఆర్ కుటుంబానికి చరమ గీతం పాడాలని పేర్కొన్నారు. ఆనాడు సోనియాగాంధీ దయవల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని తెలిసినా తెలంగాణ ప్రజల అభీష్టం, కోరికను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ కృషిచేసిందని అన్నారు. ఉభయ ఖమ్మం జిల్లా ఎప్పుడూ కాంగ్రెస్ కంచుకోట అని పేర్కొన్నారు.



మనదంతా ఒకే ఒక అజెండా అని అదే కాంగ్రెస్ పార్టీని, మన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమని ఇందుకు ప్రతీ ఒక్కరూ ఈ రెండు నెలలు శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, ఆలపాటి రామచంద్రప్రసాద్, కెవి సత్యనారాయణ, పోతినేని వెంకటరావు, నాయుడు శ్రీనివాసరావు, తుమ్మల శేషు, అచ్యుతరావు, కోటగిరి సత్యంబాబు, కూకలకుంట రమేష్, పానుగంటి సత్యం, అత్తులూరి వెంకట రామారావు, మన్యం అప్పారావు, చీకటి శ్రీను, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో శుభోదయంలో పాల్గొన్న జారె



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయాణ ఆదివారం అశ్వారావుపేటలో హలో శుభోదయం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక దొంతికుంట కాలనీలోలో పాల్గొన్న ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ప్రమోద్, అల్లాడి రామారావు, ఫణి, నండ్రు రమేష్, గోపి, మురళి, విజయ్, మంగరాజు, సుబ్బారావు, నాగేశ్వరావు, ప్రతాప్, శ్రీను, సత్యనారామణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పిఆర్‌డి మహాధర్నాను జయప్రదం చేయాలి

*కురవి, అక్టోబర్08, ప్రభాతవార్త*

వికలాంగుల హక్కుల జాతీయ వేధిక ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యద ర్శి సయ్యద్ ఖాజా పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన సమావేశం లో మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు అనేక హామి లు ఇచ్చి ఏ ఒక్క హామిని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని వికలాంగులకు పెన్షన్ రూ.10 వేలకు పెంచాలన్నారు.సమస్యల సాధనకై తలపెట్టిన మహాసభలో వికలాం గులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో కర్నాటి మల్లికార్జున్ ,ముత్తినేని సీతారామయ్య, బాలాజీ, గౌర మ్మ, సారయ్య, మణెమ్మ, మహేష్,యాకయ్య,వీరభద్రం,వీరన్న పాల్గొన్నారు.

## కురవిలో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం

*కురవి, అక్టోబర్08, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో రాత్రిపగలు తేడాలేకుండా విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గత నెలరోజులుగా విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియక చీకట్లో గడపాల్సి వస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడితే ముందుగా టైమింగ్ పాస్ చేసి మరమత్తులు చేస్తారు గాని కురవి మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు తమ ఇష్టానుసారంగా కరెంట్ తీయడంతో ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని వారు అంటున్నారు. అసలే వ్యవసాయ సీజన్ కావడంతో చుట్టుప్రక్కల గ్రామాల నుండి రైతులు వ్యవసాయ పనిముట్ల పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి కరెంట్ లేక తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## అనంతారంలో నాగమణి ఇంటింటి ప్రచారం



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనంతరం గ్రామంలో అభయహస్తం కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆదివారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇద్దామని హస్తం గుర్తుకే ఓటేద్దాం అని గడప గపడకు వెళ్ళి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, దాసరి నాగేంద్రరావు, ఉప్పల రాజశేఖర్, కొప్పుల శ్రీను, రవి, ఆరేపల్లి రాంబాబు పాల్గొన్నారు.

## వేదాంతపురంలో రహదారి పనులకు భూమిపూజ

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామం నుండి అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ తల్లి, శ్రీ వనదుర్గాంభిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు మంజూరి కాబడింది. కాగా ఆదివారం అటి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సబ్సిడీపై గొర్రె పిల్లల పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో పెంపకం దారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన సబ్సిడీపై గొర్రె పల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని పలువురికి గొర్రె పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఒక్కో యూనిట్ రూ.1.75లక్షలు కాగా వీటిలో 21గొర్రె పిల్లలు ఉంటాయని, వీటి నిమిత్తం లబ్దిదారులు రూ.43,750లు వారిఖాతాల్లో జమ చేసుకున్నారని మిగిలిన మొత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని డాక్టర్ స్వప్న, సర్పంచ్ కలపాల దుర్గయ్య, గోపాల కృష్ణ, పెంపకం దారులు వీర్రాజు, పశువైద్య సిబ్బంది మదార్‌భక్షి తదితరులు పాల్గొన్నారు.




## 11వ రోజుకు మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె



*దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

పలు డిమాండ్‌ల సాధనకై మద్యాహ్నభోజన కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆదివారం సమ్మె శిబిరం వద్ద కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మద్యాహ్నభోజన కార్మికులను చర్చలకు పిలిచి మా యొక్క న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. మా యొక్క సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిట్టల అర్జున్, మండలంలోని మద్యాహ్నభోజన కార్మికులు సత్యవతి, జ్యోతి, ముత్యాలు, శ్రీలత, జయ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక చౌదరిని కలిసిన వగ్గెల పూజ





*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరిని ఢిల్లీలోని ఆమె నివాసంలో నియోజకవర్గ టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రేణుకా చౌదరితో పాటు స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్‌ను కలుసుకొని అశ్వారావుపేట నియోజకవర్గ స్థితి గతులను వివరించారు. కష్టపడ్డ వారికి అధిష్ఠానం టికెట్ కేటాయిస్తుందని అగ్రనాయకులు తెలిపినట్లు తెలిపారు.

## అచ్యుతాపురంలో నూతన బోర్ పనులు ప్రారంభం



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నూతన బోర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభింపచేశారు. మండల పరిషత్ నిధుల నుండి మంచినీటి బోరు పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రం, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలోఎమ్మెల్యే మెచ్చా పర్యటన

*దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు నేడు అనగా సోమవారం దమ్మపేట మండలంలో పర్యటించనున్నట్లు మండల నాయకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వడ్లగూడెం, ముష్టిబండ, వెంకటాద్రిగూడెం గ్రామాల్లో జరిగే శంకుస్థాపన వేడుకల్లో పాల్గొననున్నారని కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అసత్య ప్రచారం వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు



*కారేపల్లి,అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను వ్యక్తిగత దూషణలకు పాల్పడే వ్యక్తులపై వాటికి సంబందించిన గ్రూప్ అడ్మిన్ల పైన కూడ కఠిన చర్యలు తప్పవని కారేపల్లి ఎస్సైపి రామారావు అన్నారు కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఆదివారం సోషల్ మీడియా సంబంధించి గ్రూపు అడ్మిన్‌ల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూసోషల్ మీడియా వేదికగా ఏ పార్టీ వారైనా ఆరోగ్యకరమైన, పార్టీకి సంబంధించిన విమర్శలు ఉండాలి తప్ప ఎవరూ కూడా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు సంబంధిత వ్యక్తులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్ ద్వారా ఇతరులను కించపరిచిన వివాదాస్పదమైన వ్యాఖ్యలను షేర్ చేసే ముందు పరిశీలన చేయాలని సూచించారు వాటికి సంబంధించి నిజమో కాదో నిర్ధారణ చేసుకోవాలని, వివారాస్పదమై పోస్టులకు దూరంగా ఉండాలని గ్రూప్ అడ్మిన్ కుడా పోస్ట్ను పరిశీలన చేయాలని సూచించారు సోషల్ మీడియా పోస్టులను పోలీస్ శాఖ ప్రతిరోజు పరిశీలిస్తూ ప్రతి ఒక్కరు పోస్ట్ చేసే ముందు ఆలోచించి పోస్ట్ చేయాలని, లేనియెడల వారిపైన గ్రూప్ అడ్మిన్ల పైనా కూడ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది హెచ్చరించారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం రావడంతో హర్షం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ గ్రామానికి చెందిన పొడుతూరి వరప్రసాద్ అనే యువకుడికి కానిస్టేబుల్ ఫలితాలలో ఉద్యోగం రావడం పట్ల ఆ గ్రామ ప్రజలు, యువకులు హర్షం ప్రకటించారు. శ్రీనగర్ కాలనీ గ్రామంలో మొట్టమొదటిసారిగా కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సంపాదించిన దళిత కుటుంబానికి చెందినకొడుతూరు వరప్రసాద్ ను గ్రామ పెద్దలు, యువకులు అభినంది ంచారు. కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సంపాదించిన వరప్రసాద్‌ను మిగతా యువకులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆకాంక్షించారు. పేద దళిత కుటుంబంలో జన్మించి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ వరప్రసాద్‌ను బిటెక్ చదివించారని, చిన్ననాటి నుండి ఎన్నో కష్టనష్టాలు భరించి కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించడం గ్రామస్తులకు ఆనందంగా ఉందని వారు సంతోషాన్ని ప్రకటించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

*గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:*



గతనెల12వ తేదిన గుండెపోటుతో మరణించిన పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి, ముల్కనూరులో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వర్తించిన బాణోత్ సోమాని కుటుంబానికి పిఆర్‌టియు ఆర్థిక చేయూత అందించినట్లు మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్ తెలిపారు. శనివారం జరిగిన సర్వసభ్యసమావేశంలో జిల్లా అద్యక్ష,ప్రధానకార్యదర్శులు సంకాబద్రినారాయణ, మిరియాల సతీష్‌రెడ్డి ఆద్వర్యంలో 84వేల రూపా యల చెక్కును సంఘం రాష్ట్ర అద్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సి పూలరవీందర్ సోమాని భార్య రేణుక, పిల్లలు, బాదిత కుటుంబానికి అందజేసి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు కుడితి ఉపేందర్‌రెడ్డి, మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్, జిల్లాబాద్యులు సురేందర్‌రెడ్డి, నాగేశ్వరావు, తదితరులున్నారు.

## భాగ్యనగర్ తండాలో బతుకమ్మ చీరల పంపిణీ



*కారేపల్లి,అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి వాంకుడోత్ జగన్ సర్పంచ్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు అందజేస్తున్న బతకమ్మ చీరల పంపిణీ ప్రతి సంవత్సరం కొనసాగుతుందన్నారు మహిళలను ప్రత్యేకంగా ఆదరిస్తూ పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానకి కిషోర్ డీలర్ రాజేష్ లాలు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు బిసి బంద్ చెక్కులు అందజేత



*వైరా,అక్టోబర్08,ప్రభాతవార్త:*

వైరాలోని ఎన్‌విఎస్ గార్డెన్‌లో కులవృత్తులకు, వైనారిటీ, కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి పట్టాలను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పాకుల పట్టింపులేని తనంతో కులవృత్తులు మరుగయ్యాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నివిధాలుగా అండగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బిసిల కోసం లక్ష రూపాయల పథకం ఇవ్వడం కెసిఆర్ గొప్పతనమేనని అనానన‌రు. నియోజకవర్గంలో అర్హులందరికీ విడతల వారీగా ఆరిఽ్థక సహాయం అందజేస్తామని అన్నారు. మైనారిటటీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుతత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను ఏ ౦ ల త ా ళ ా ల ౦ , వ ౦ ౦ గ ళ వ ా ౦ య ద ్య ా ల ౦ , వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు



అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




## బతుకమ్మ చీరల పంపిణీ



*కారేపల్లి,అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు అందజేస్తున్న బతకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం మండలం పోలంపల్లి గ్రామపంచాయతీలో డీలర్ మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ ఆధ్వర్యంలో సింగరేణి ఎమ్మార్వో సురేష్ కుమార్ జడ్పిటిసి వాంకుడు జగన్‌లు పంపిణీ చేశారు పంచాయతీలో 671 మంది మహిళలలో 460 మందికి చీరలు అందజేశారు ఈ కార్యక్రమంలో పోలంపల్లి ఉపసర్పంచ్ మూతి కోటయ్య పంచాయతీ కార్యదర్శి కుమార్ వార్డు సభ్యులు సంపత్ కుమార్ బానోతు సుమన్ సరప్వతి నీల తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ భరోసా



*కారేపల్లి,అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామానికి చెందిన గూగులోత్ కిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు కిషన్ దశదినకర్మలకు ఆ బీద కుటుంబానికి మండల బిఆర్ఎస్ నేతలు, గ్రామ యువకులు 50 కేజీల బియ్యం వితరణగా అందించారు. అనంతరం మృతుడి భార్య బుల్లి, కుమారుడు సాయి, కూతురు శారద లను బిఆర్ఎస్ నేతలు పరామర్శించి మనోధైర్యం చెడుతూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సంత వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, బిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అనిఫ్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ జిల్లా ఇన్చార్జి, వార్డు సభ్యుడు బాణోత్ బాలు నాయక్, మార్కెట్ డైరెక్టర్ నరేష్ నాయక్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, షాది ఖానా చైర్మన్ షఫీ, వెంకట్యా తండా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గ్రామ ప్రధాన కార్యదర్శి జగన్, నాయకులు ఆదేర్ల రామారావు, తోగర శీను, సోమందుల రాములు, డాక్టర్ బాబులాల్, యువ నాయకులు ప్రేమ్, కుమార్, సోనియా, అఖిల్, నివాస్, హనుమ బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఆశాల సమ్మె విరమింప చేయాలి

*కారేపల్లి,అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

తమ సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న ఆశ వర్కర్స్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల కళ్యాణి మధ్యాహ్న భోజన యూనియన్ కార్యదర్శి మేదరి మంగుతాయి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ ఆదివారం కు 14 రోజు సమ్మెకు చేరుకుంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని, కడుపులో పెట్టుకొని చూసుకుంటామని మంత్రులు కేటీఆర్, హరీష్ రావు మైకుల ముందు మాట్లాడుతూ తిరగటం కాదని సమ్మె చేస్తున్న సంఘాలను పిలిచి ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమ్మె శిబిరాలలో యూనియన్ల నాయకులు కుమారి సుజాత సరస్వతి తార కృష్ణమ్మ దేవి విక్టోరియా నరసమ్మ నాగమణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధిష్ఠానం టిక్కెట్ ఎవరికీ ఇచ్చినా కలిసి పనిచేద్దాం

## -కాంగ్రెస్‌లోని నాలుగు వర్గాల నాయకుల తీర్మానం- మద్దతిచ్చిన టిడిపి, సిపిఎం

తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త

త్వరలో జరిగే సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్ఠానం టిక్కెట్ ఎవరికి ఇచ్చినా కలిసి పనిచేస్తామని నాలుగు వర్గాల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిలూరి వెంకట కోటారెడ్డి (బాబు) గృహంలో కాంగ్రెస్ పార్టీలోని తుమ్మల, పొంగులేటి, సంభాని, మట్టా దయానంద్ వర్గీయులు సమావేశం ఏర్పరచుకోగా వీరికి సిపిఎం, తెలుగు దేశం నాయకులు కూడా సంఘీభావం తెలిపారు. నిన్నటివరకు కాంగ్రెస్‌లోని మూడు గ్రూప్‌లు ఎడ ముఖం పెడ ముఖంగా ఉండటమే గాక ఒకరిపై ఒకరు అంతర్గతంగా ఆరోపణలు చేసుకుంటూ కనిపించగా రానున్న ఎన్నికల్లో వర్గాలుగా విడిపోతే నష్టం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార పార్టీల నాయకులు మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని వాటిని భవిష్యత్తులో తిప్పి కొట్టడం కోసం సిద్దంగా ఉండాలని కోరారు.



ఐదేళ్ళలో లేని అభివృద్ధి పది రోజుల నుండి గ్రామాల్లో అభివృద్ధి పేరుతో శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసివచ్చే నాయకులతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కృష్ణమూర్తి, అయిలూరి కోటారెడ్డి, దిరిశాల నరసింహారావు, కొమ్మినేని ప్రభాకరరావు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దగ్గుల రఘుపతిరెడ్డి, వడ్డే రామారావు, ఎర్రి నరసింహారావు, మారెళ్ళ మల్లిఖార్జున్, గోవిందు శ్రీనివాసరావు, శీలం సత్యనారాయణరెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, ఉప్పెర్ల రామారావు, అయిలూరి లక్ష్మారెడ్డి , దగ్గుల నాగిరెడ్డి, గణేశుల రవి తదితరులు పాల్గొన్నారు.

# పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని కేశవాపురం, రెడ్డిగూడెం గ్రామాల్లో పలువురు బీఆర్ఎస్ లో చేరారు. పినపాక గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపన చేయటం కోసం విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ శివారు నుండి గుడి వరకు నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చావా ప్రసాదరావు జ్ఞాపకార్థం వారి కుమార్తెలు ఝాన్సీ, జ్యోతి, క్రాంతి కిరణ్‌ల సహకారంతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే



ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎంకు చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. అలాగే రెడ్డిగూడెంలో దళితులు సండ్రకు స్వాగతం పలకగా కాంగ్రెస్ నుండి పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్



బద్దం నిర్మల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెంలో కాంపల్లి వంశీ ఆధ్వర్యంలో ఇరవై కుటుంబాలు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి దళిత బంధు ఇస్తాం

## ఫైలెట్ ప్రాజెక్టు కింద సత్తుపల్లి ఎంపిక

## రూ. ll కోట్ల 58 లక్షల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

సత్తుపల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:

దళితుల జీవితాలలో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ ప్రాజెక్టు కింద నియోజకవర్గంలోని 70 వేల దళిత కుటుంబాలకుదళిత బంధు ఇచ్చేందుకు ఇప్పటికే అధికారులు దళిత కుటుంబాల సర్వే చకచకా జరుగుతుందన్నారు. మండలంలో ఆదివారం ఎమ్మెల్యే సండ్ర రూ. 11 కోట్ల 58 లక్షల విలువగల పనులు బేతుపల్లి, తాల్లమడ, కిష్టారం, చెరుకుపల్లి, నారాయణ పురం గ్రామాలలో ఎస్టీ, ఎస్సీ, బీసి కమ్యూనిటీ హాల్లు, పల్లె దవాఖాణాలు, పంచాయతీ భవనాలు, సొసైటీ కార్యాలయాలు, అంగన్‌వాడీ సెంటర్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో సండ్ర మాట్లాడుతూ దళిత బంధు ఎప్పుడో ప్రారంభించామని, ఎన్నికల కోసం దళిత బంధు ప్రారంభించారని కొందరు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారం నమ్మవద్దని, ప్రతి కుటుంబానికి ఇచ్చి తీరుతామన్నారు. హుజూరాబాదులో 100 శాతం దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వడం జరిగిందిన, ఇక్కడ కూడా అందరికీ ఇవ్వడం ఖాయమన్నారు.



బేతుపల్లి ఏరియాలో 133 సర్వేలో ఉన్న భూ సమస్యను ఇక్కడ కలెక్టర్ ద్వారా పరిష్కరించానని, నియోజకవర్గంలో రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు.ఎమ్మెల్యేగా నేను చేయాల్సిన పనులు 15 ఏళ్ల పాటుగా మీలో ఒకరిగా ఉంటూ పనులు చేశామని, ఇక మీరు చేయాల్సిందే ఉందని ప్రజలను కోరారు. 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఏమీ చేయలేని వారు కేసీఆర్ ఇస్తున్న పథకాలకు వారు పేరు మార్చి ఇస్తామని ప్రచారం చేయడం అబద్ధమన్నారు. దళిత బంధు పథకం కింద గ్రామ సభలలో బ్యాంకు ఖాతాలు తీసుకొని వారం దరికీ నేరుగా ఖాతాల్లో జమ చేస్తారన్నారు. కిష్టారం, చెరుకుపల్లి మద్యలోలో బ్రిడ్జి మంజూరైందని, టెండర్ పనులు పూర్త య్యాయని, త్వరలో పనులుప్రారంభించనున్నట్లు తెలి పారు. సత్తెమ్మ గుడి వద్ద ఐటిడిఏ ద్వారా 2 ఎకరాలు ప్రభుత్వ భూమిని కూడా కేటాయించామన్నారు. అంబేద్కర్ కాలనీ వాసులకు 3 ఎకరాలు స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయి చండంజ జరిగిందన్నారు. కిష్టారంలోని బీసీ, ఎస్సీ కులాలకు చెందని బాంబు బ్లాస్టింగ్‌లో ఇబ్బందులు పడుతున్న వారికి కూడా త్వరలో న్యాయం జరిగేలా



చూస్తామని తెలిపారు.

### ఎమ్మెల్యే సండ్రకు ఘనస్వాగతం :

మండలంలో బేతుపల్లి, తాల్లమడ, నారాయణపురం, చెరుకుపల్లి మీదుగా కిష్టారం గ్రామం వరకు ఆదివారం రూ. 11 కోట్ల 58 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలకు వచ్చిన ఎమ్మెల్యే సండ్రకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కోలాట నృత్యాలు, డప్పు వాయిధ్యాలతో బాణా సంచా కాలుస్తూ మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్రావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాకాలపాటి శ్రీనివాసరావు, చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఇర్ప లలిత, దేశిరెడ్డి రంగారెడ్డి, ఎంపిటిసీ పాలకుర్తి సునితరాజు, తుమ్మూరు కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్‌లు ఎం. కృష్ణయ్య, ఎం. వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, కొడిమెల అప్పారావు, కిష్టారం పిఓ నరసింహారావు, ఇఇ మద్దెల బాషా ,పంచాయతీ రాజు ఏఇ వెంకటేశ్వరరావు, సిఐ మోహన్‌బాబు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గ్రామాలలో కొనసాగుతున్న కొండూరు పాదయాత్ర

## ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం

## రింగ్ సెంటర్ సభలో కొండూరు



సత్తుపల్లి, అక్టోబర్ 08, ప్రభావార్త:

గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి గత మూడు రోజుల క్రితం నియోజకవర్గ సరిహద్దు అయిన ప్రధాన మండలం, పినపాక నుండి ప్రారంభమైన పాద యాత్ర 4 వ రోజు ఆదివారం పెనుబల్లి మండలంలో జరిగింది. రాష్ట్ర ప్రచార కాంగ్రెస్ కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కొండూరు సుధాకర్ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు మొదలేసిన ఈ పాదయాత్ర 4వరోజు పెనుబల్లి మండలంలోని పాత కారాయి గూడెం, కొత్తూ



కారాయిగూడెం, సోమ్లా నాయక్ తండా, నాయకుల గూడెం, బయ్యన్న గూడెం, విఎం బంజర మీదుగా పెనుబల్లికి చేరుకుంది. తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల్లో ఆయా గ్రామాలలో మహిళలు కొండూరుకు మేళ తాళాలతో, కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలసుకుంటున్నారు. అనంతరం పెనుబల్లి రింగ్ జరిగిన సభలో కొండూరు మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తుప్పుగూడ సభలో ్రపకటించిన 6 గ్యారెంట్ పథకాల మ్యాన్ ఫెస్టోను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేసితీరుతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రైతు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ ఇవన్నీ కాంగ్రెస్ పథకాలేనని అన్నారు. గ్రామాలలో ఎక్కువ పారిశుధ్య సమస్యలు కనిపిస్తున్నాయని, దీని వల్లడెంగ్యూ కేసులు రోజు రోజుకు పెరిగే అవకాశాలున్నాయని, ఈ సమస్యను ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. పెనుబల్లి సెంటర్‌కు రాగానే ప్రజలు తనపై చూపించిన అభిమానానికి రింగ్ సెంటర్‌లో విద్యుత్‌ను సైతం నిలిపివేశారని ఆయన అన్నారు. పోడు భూములకు పట్టాల పేరుతో గిరిజనులను మోసం చేస్తున్నారని, ఇంకా పోడు పోరు గిరిజనులకు తప్పడం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గిరిజనులందరికీ పట్టా హక్కులు కల్పిస్తామని అన్నారు. పాదయాత్రలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కేసర శ్రీనివాసరెడ్డి, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, మందపాటి రవీంధర్‌రెడ్డి, వంగా దామోదర్, ఆచంట శ్రీనివాసరావు, కొత్తూరు కోటేశ్వరరావు, సురేష్, శ్రీధర్ రెడ్డి, పిల్లి నవ జీవన్, నర్సింహారావు, జొన్నలగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహ్మద్‌అలీని మంత్రివర్గం నుండి తొలగించాలి

కురవి, అక్టోబర్08, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగి, గిరిజన బిడ్డ అయిన బాబునాయక్ చంపపై కొట్టిన రాష్ట్ర హోంమంత్రి మహ్మద్‌అలీని వెంటనే మంత్రివర్గం నుండి తొలగించి మంత్రిపై ఎస్సీ,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం తన గన్‌మెన్ అయిన బాబునాయక్‌పై అకారణంగా ప్రభుత్వ ఉద్యోగి అని కూడా చూడకుండా ఒక మంత్రి అనే సంగతే మరిచిపోయి బాబునాయక్ చెంపపై కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## 4500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు కందాళ శంకుస్థాపన



*తిరుమలాయపాలెం అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

తిరుమలాయపాలెం మండలంలో సుమారు 4500 ఎకరాలకు భక్త రామదాసు ఫైప్ లైన్ ద్వారా సాగునీరు అందించేందుకు సుమారు కోటి 90 లక్షల 90 వేల రూపాయల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు తండా వద్ద భక్త రామదాసు ఫైప్ లైన్ ద్వారా ఎస్.ఆర్.ఎస్.పి కాల్వకు అనుసంధానం చేసి 4500 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కృషితో ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి ప్రత్యేక ఫైప్ లైన్ ను నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని రైతులు సులభతరంగా వ్యవసాయ పనులు చేసుకునేందుకు యాంత్రికను పద్ధతిలో రైతులకు ఎన్నో సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్ నీటిపారుదల శాఖ డిఈ బాణాల రమేష్ రెడ్డి బచ్చోడు తండా సర్పంచ్ బిక్ష నాయక్ సోలిపురం సర్పంచ్ అలావత్ జ్యోతి శ్రీనివాస్ ఎంపీటీసీ పాపా నాయక్ పైనంపల్లి సర్పంచ్ బానోతు శ్రీను వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధికి నోచుకోని గిరిజన గ్రామాలు :తాటి



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 08, ప్రభాతవార్త*

తెలంగాణా వస్తే బతుకులు మారుతాయని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎందరో అసువులుబాసి సాధించుకున్న తెలంగాణాలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని మాజీ శాసన సభ్యులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో గడప గడపకు కాంగ్రేస్ పార్టీ అభయహస్తం పథకాలను వివరిస్తూ కాంగ్రేస్‌ను ఆదరించి పార్టీని అధికారంలోకి తీసుకురావాలనికోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు ఉద్యమసమయంలో ఇచ్చిన హామీలను మర్చి ప్రతి ఒక్కరినీ మోసం చేశారని, ముఖ్యంగా గిరిజన, చిన్న, సన్నకారురైతులను, దళితులు, మైనారిటీలు, బిసిలు ఇలా చెప్పుకుంటూ పోతే చదువుకున్న విద్యార్ధుల నుండి కార్మికులు,కర్షకులు, వ్యవసాయకూలీలను సైతం మోసం చేశారని, తెలంగాణా ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నాఇంకా మారుమూల ప్రాంతాలలోని గిరిజన గ్రామాలు, గూడేలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రధానంగా అడవే ఆధారంగా బ్రతికే గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా గుంజుకుంటున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి తెలంగాణా ఇచ్చిన కాంగ్రేస్‌కు ఓటెయ్యాలని, పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే అమలు చేయనున్న అభయహస్తం హామీలను ప్రజలకు వివరిస్తున్నారు.ఈయన వెంట కాంగ్రేస్ నాయకులు బాణోత్ భీముడు, వనమా గాంధీ, ఎంపిటిసి వెంకటలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, చెరుకూరు రవి, దోసపాటి రాంబాబు. చల్లా రమేష్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో పిండిప్రోలు నాయకుల చేరిక



*తిరుమలాయపాలెం అక్టోబర్ 08, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధు సమక్షంలో జిల్లా పార్టీ ఆఫీసులో సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు ఆధ్వర్యంలో పిండిప్రోలు గ్రామం నుండి సిపిఎం ప్రజాపంథా జి.ఎస్.పి. పార్టీల నుండి సుమారు 20 కుటుంబాలు ఎమ్మెల్సీ తాత మధు సమక్షంలో చేరగా వారికి పార్టీ కండవను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రతి కార్యకర్త శక్తివంచ లేకుండా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు గ్రామ శాఖ అధ్యక్షుడు పరికిపల్లి చంద్రశేఖర్ వివిధ పార్టీ నుండి చేరిన వారు కిన్నెర రమేష్ కత్తుల వీరభద్రం ఐలపోంగు ఎంకన్న బట్ట చరణ్ భట్లగిరి తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నరు.

## లంబాడి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి

### పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి



*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

గిరిజనుల లంబాడి భాషను రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని భారతీయ జనతా పార్టీ ఇల్లెందు శాసనసభ నియోజకవర్గం బరిలో ఉన్న బి.నాగేశ్వరావు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి బి.వెంకన్న చవన్ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ కన్వీనర్, రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ తెజావత్ రామచంద్రుడుని మన దేశంలో ఉన్న 14 కోట్ల బంజారా జనాభా సమస్యలపై ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ సారధ్యంలో వారు ఆదివారం కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు.గిరిజన తండాలలో రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా నిధులు మంజూరు అయ్యేలా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు అందించాలని, ఆదివాసి గిరిజనుల పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో గిరిజనులకు జనరల్ స్థానాలలో ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని,అనేక సమస్కలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు.ఈ సందర్భంగా వారి వినతిని కేంద్ర ప్రభుత్వానికి అందిస్తామని సానుకూలంగా స్పందించారు.

## 10న జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :*

నిరుద్యోగ భృతి ఇవ్వాలని, టిఎస్పిఎస్సి బోర్డుని రద్దు చేయాలని లేకుంటే వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ కి నిరుద్యోగులు, యువకులు తగిన బుద్ధి చెప్పాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ కోరారు.ఆదివారం కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సాయి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంతో ఆయన పాల్గొని మాట్లాడుతూ యువజన సమస్యల పరిష్కారానికై 10న జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## నెలనెల వైద్య శిబిరం విజయవంతం





*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

సిపిఎం సీనియర్ నాయకుడు స్వర్గీయ నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన నెలనెల వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు ఎముకలు, కీళ్ళకు సంభందించిన జబ్బులకు గాను 135మంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులను పంపిణీ చేసారు. ఈ శిభిరంలో కీళ్ళ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ మేదరమెట్ల అనీల్‌కుమార్, డాక్టర్ ధర్మేంద్ర రోగులకు వైద్య సేవలను అందచేసారు. షుగర్, బిపి, గ్యాస్ ట్రబుల్ జబ్బులకు గాను నెలకు సరిపడా మందులు కేవలం రూ.100లకే అందచేసారు. ఈ శిభిరంలో రోగులకు బిపి చెకప్‌లను గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు బండి పుష్పలత, బండారుపల్లి నాగేశ్వరరావు, తానీషా నిర్వహించారు. అలాగే, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్థులు రోగులకు షుగర్ పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.జి.ఆర్. సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సభ్యులు కేవి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి రామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, దండా సైదారావు, సామాల మల్లిఖార్జున్‌రావు, ధీరావత్ నాగేశ్వరరావు, సతీష్, అబ్దుల్లా, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ధర్నాను జయప్రదం చేయండి




*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

యువజనుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10వ తేదీన ఖమ్మం నగరం నందు డివైఎఫ్ఐ ఆధ్వర ంలో జరుపనున్న మహప్రదర్శన, ధర్నాను జయప్రదం చేయాలని డివైఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు పిలుపు నిచ్చారు. ఆదివారం గువ్వలగూడెం, ఆరెగూడెం, రాజేశ్వరపురం గ్రామాలలో డివైఎఫ్ఐ కమిటి సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో బొడ్డు మధు మాట్లాడుతూ జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే నిర్మించాలని, నిరుద్యోగభృతి రూ.10వేలు ఇవ్వాలని, మెగా డిఎస్సీ నిర్వహించాలని, ఎటువంటి షరతులు లేకుండా యువకులు అందరికి బ్యాంక్ రుణాలు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. డివైఎఫ్ఐ చేపట్టనున్న మహప్రదర్శన, ధర్నాలో యువకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రాసాల నవీన్, శ్రీను, సూర్యనారాయణ, భరత్‌కుమార్, శ్రీనివాస్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో క్లోరినేషన్

*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయి లూసి ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా క్లోరినేషన్ నిర్వహించారు. రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మురికినీటి గుంటలను పూడ్చి వేశారు. నిల్వనీటిని తొలగించారు. పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను స్థానికులకు వివరించారు. సీజనల్ వ్యాధులు, నివారణ చర్యలు, తీసుకోవల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ రోడ్డు మాకొద్దు

## ఐటిడిఎ పనులపై కొండతోగు గిరిజనుల ఆగ్రహం
## రూ.70లక్షల మంజూరీతో ఇలాగేనా చేసేది
## కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామంటున్న గ్రామీణులు
## పనులింకా పూర్తికాలేదంటున్న ఇంజనీర్లు





**అశ్వారావుపేట రూరల్-ప్రభాతవార్త**

మండలంలోని కొండతోగు గిరిజన గ్రామానికి చాలా దశాబ్దాల తరువాత తారు రోడ్డు మంజూరైంది. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) దీనికోసం ఏకంగా రూ.70లక్షలు మంజూరు ఇచ్చి పనులు మొదలెట్టించింది. చాలా రోజుల క్రితం అసలు కాంట్రాక్టర్‌కి బదులుగా మరో "సబ్" రంగప్రవేశం చేశాడు. బిటితో పాటుగా మధ్యలో ఒక లోలెవెల్ కాజ్‌వే లాటిదేదో ఒక సిసి నిర్మాణం కూడా ఇందులో ఉన్నది. ఐతే కొండతోగు ఊళ్ళోనుంచి మల్లాయగూడెం రోడ్ వైపుకి చాలా భాగం తారు పోసేశారు. మహా అయితే మరో 500 మీటర్ల మేర వర్కు పూర్తి చేయాలి. ఇదేం ఖర్మమో గానీ.,నాణ్యత చాలా ఘోరంగా ఉన్నది. కొంత పూర్తయిన పోర్షన్‌ని గమనిస్తే, దీనిపైప్రయాణం చేయాలి సామిరంగా.,మొత్తమంతా స్పీడ్‌బ్రేకర్లమీద వెళ్ళినట్లే. అంటే ఇదంతా ఒక లెవెల్‌లో ఉండదు. కనపడని ఎగుడుదిగుళ్ళు. తారు రోడ్డంటే అసలిదేనా ? కానేకాదు. పైగా ఈ బిటి నాణ్యత కూడా చాలా అనాగరికంగా ఉన్నది. ఎన్నోఏళ్ళతరువాత ఇక్కడి గిరిజనులకు ఒక రోడ్డు మంజూరైతే ఐటిడిఎ వాళ్ళు ఇలా నిర్లక్ష్యంగా ఉండటం పట్ల ఇక్కడి గ్రామీణులు ఆదివారం ఆందోళన చేపట్టారు. తుర్సం శ్రీను, సోడెం ప్రసాద్‌ల నాయకత్వంలో పెద్దఎత్తున ప్రజలు రోడ్డుమీద నిలబడి తీవ్ర నిరసన తెలిపారు. చాలాసేపు రాకపోకలను ఆపి ఐటిడిఎ ఇంజనీర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణం ఈ నాసిరకం పనులమీద కలెక్టర్ విచారణ జరపాలని, తిరిగి మొత్తాన్నీ సరిచేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీర్లను అడిగితే "పనులు పూర్తికాకుండా నాసిరకమని ఎలా చెబుతారు" అంటూ తెలివిగా సమాధానం చెబుతున్నారని, మరి కొండతోగు ఊళ్ళోనుంచి చాలా భాగం వేసిన బిటి రహదారిని తవ్వేసి తిరిగి పోస్తారా అని ప్రశ్నించారు. పోసిన ఈ రోడ్డు నాణ్యతని కూడా కలెక్టర్ నేతృత్వంలో పరిశీలించి, తమకు తగిన న్యాయం చేయాలని వారంతా కోరారు. కాళ్ళతో గట్టిగా రోడ్డుమీద రాకితేనే డాంబర్ చెదిరిపోతున్నదని, మధ్యలో నిర్మించిన కాంక్రీట్ పోర్షన్ అసలది కల్వర్టా ? లోలెవెల్ కాజ్‌వేనా ? తమకే అర్థంకావట్లేదని, సిమెంటు కట్టలన్నీ గడ్డలు కట్టిపోయాయని ఆ గిరిజనులు నిలదీస్తున్నారు. దీనిపై ఐటిడిఎ స్పందించకుంటే.,తిరిగి ఇప్పటికే పోసిన బిటిని కూడా పూర్తిగా తొలగించి, నాణ్యతగల మెటీరియల్‌తో పనులు చేయకపోతే.,పర్ణశాలకి వెళ్ళి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఓ ఉద్యోగి మొత్తం నియోజకవర్గాన్ని గుప్పిట్లోపెట్టుకుని ఆటాడిస్తున్నట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. అసలే బిల్లులు మంజూరు కావట్లేదని, దీనికితోడు ఇలాంటి ఒత్తిళ్ళు పెరిగిపోతున్నందున తాము శెలవు లేదా బదిలీపై వెళ్ళిపోతామంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే, పరిస్థితిని గ్రహించవచ్చు. ఈ విభాగం కింద నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాల డొల్లతనం కూడా రేపట్నినుంచీ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా ప్రజలముందుంచడం జరుగుతుంది.

**పనులింకా పూర్తి కాలేదు : డిఈఈ రామిరెడ్డి**

దీనిపై అశ్వారావుపేట ఐటిడిఎ డిఈఈ రామిరెడ్డి వద్ద వాట్సాప్‌లో ప్రస్తావించగా, "రేపటినుంచీ అంటే ఈరోజు సోమవారం నుంచీ" పనులు తిరిగి ప్రారంభమవుతామని మాత్రం ఏకవాక్య వాంగ్మూలమిచ్చారు. చూద్దాం.,ఏం జరుగుతుందో.,ఇప్పటికే పూర్తయిన నాసిరకం నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి తిరిగి పనులు చేస్తారా లేక అలానే మమ అనిపిస్తారా ఒకవేళ అలా అనిపించేస్తే గిరిజనులు ఊరుకుంటారా అనే అంశాలు రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంటుంది.

# సంక్షేమ కార్యక్రమాలకు కేరాఫ్‌గా తెలంగాణ



## గ్యారెంటీల పేరుతో వచ్చే వారికి గ్యారంటీ లేదు
## మదన్‌లాల్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి
## ఖమ్మం ఎంపి, బిఆర్ఎస్ పార్టీమెంటరీ నాయకుడు నామ నాగేశ్వరరావు

**కొణిజర్ల,అక్టోబ్08,ప్రభాతవార్త:**





ప్రజా సంక్షేమానికి దేశానికి కేరాఫ్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపి ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని ఖమ్మం ఎంపి, బిఆర్ఎస్ పార్టీమెంటరీ నాయకుడు నామ నాగేశ్వరరావు అన్నారు. కొణిజర్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగాపురంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వై.చిరంజీవి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి కొణిజర్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి నామ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోను ఇవ్వని విధంగా రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, రైతుభీమా, రైతుబంధు, రైతులకు రుణమాఫి వంటి అద్భుతమైన పథకాలను అమలు చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపి నామాతో పాటుగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు మదన్‌లాల్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మర్కెడా ఒక్క రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని పేర్కొన్నారు. రైతులకు రూ.72వేల కోట్లు రైతుబంధు ఇచ్చి రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకునే విధంగా రైతులకు రుణమాఫి చేయడంతో దేశం యావత్తు తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తుందని పేర్కొన్నారు. మూడోసారి కూడా మరల కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదిస్తారని పేర్కొన్నారు. దేశంలో ఏ సిఎం చేయని సాహసం మన సిఎం కెసిఆర్ చేసి దళితుల కళ్ళల్లో ఆనందం కోసం దళితబంధు తీసుకొచ్చి అదేవిధంగా బిసి బంధు కూడా తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని, కొందరు కాంగ్రెస్ నాయకులు పనికట్టుకొని గ్యారంటీల పేరుతో వచ్చి ప్రజలకి మాయమాటలు చెప్పి మాయ చేయడానికి చూస్తున్నారని అన్నారు. వారి గ్యారంటీపై వారికే క్లారిటీ లేదని అన్నారు. కొణిజర్ల మండల ప్రజలు అదేవిధంగా వైరా నియోజకవర్గ ప్రజలు చాలా తెలివైన వారని, వారికి ఎవరికి ఓటు వేయాలో తెలిసిన అని భారీ మెజారిటీతో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్‌లాల్‌ను భారీ గెలిపించాలని, మూడోసారి కూడా ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వైరా శానసభ్యులు రాములునాయక్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను గెలిపించి తీరాలని ఆ బాధ్యత మనందరిపై ఉందని, వైరా నియోజకవర్గంలో టిఆర్ఎస్ జెండా ఎగరాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త ఐక్యతతో కృషి చేయాలని తెఇపారు. అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త సిఎం కెసిఆర్ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపంచాలని, ప్రతిఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోట్ల కవిత, సొసైటీ చైర్మన్ చల్లా మోహన్‌రావు, ఏలూరి శ్రీనివాసరావు, పాముల వెంకటేశ్వర్లు, జడల మల్లేష్, దేరంగుల బ్రహ్మం, వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, సింహాద్రి, మోరంపూడి ప్రసాద్, సర్పంచ్‌లు అద్దంకి చిరంజీవి, రాయల నాగేశ్వరరావు, బోడపోతుల బాబు, సామినేని నర్సయ్య, దొడ్డపనేని రామారావు, కాంతమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఎక్కువ నివాసం ఉండే ప్రాంతంలో అధిక నిధులు

-రానున్న రోజుల్లో ఖమ్మంలో పేదల నివాసం ఉండే చోటు అనే ప్రాంతం ఉండకూడదు

-ప్రతిపక్ష పార్టీలు చిల్లర పనులు చేస్తే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి

-రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

-38వ, 58వ డివిజన్‌లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని 38, 58వ డివిజన్‌లలో రూ.3.10 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం సాయంత్రం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 38వ డివిజన్ ఖిల్లాలో సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎల్ఆర్ఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 58వ డివిజన్ వివేకానంద కాలనీ వద్ద ఎస్‌డీఎఫ్ అండ్ ఎల్ఆర్ఎస్ నిధులు రూ.2.70కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్స్, సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలు ఎక్కువ నివాసం ఉండే ప్రాంతంలో అధిక నిధులు కేటాయించాలని బలంగా నిర్ణయించుకున్నానని, రానున్న రోజుల్లో ఖమ్మం కార్పొరేషన్ పరిధికి పేదల నివాసం ఉండే చోటు అనే ప్రాంతం ఉండకూడదు అన్న నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఒకప్పుడు ఒక్కో ఇల్లు ఒక్కో చోట విసిరేసినట్లు ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి లేదని, అంత ఒకే ప్రాంతంగా చూస్తున్నామని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కాబట్టి ఇక్కడ డంపింగ్ యార్డ్ సమస్యను ప్రతిపక్ష పార్టీలు తీసుకొస్తున్నాయని, చెత్తకు ఎవరు నిప్పు పెట్టారో మకు తెలుసని, అర్ధ రాత్రిలో ముసుకులు కప్పుకొని ఎవరు నిప్పు పెట్టారో కూడా మాకు తెలుసని, ఇలాంటి చిల్లర పనులు చేస్తే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సీసీ కెమెరాలు పెట్టామని, ఫైర్ ఇంజన్‌ను పెట్టామని, రానున్న రోజుల్లో డంపింగ్ యార్డ్ సమస్యను అధిగమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ అలియా షౌకత్ ఆలి, ఖామర్, తౌసిఫ్, డివిజన్ నాయకులు అధికారులు ఉన్నారు.